# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 13, ఆగస్టు 2026 | 16 పేజీలు







## తాలిపేరునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలి

-ఏకలవ్య మోడల్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు వసతులపై ఆరా

-విద్యార్థుల విద్య, ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

- ఎంఈఓల కొరతకు కొత్త పరిష్కారం
- ఇన్‌చార్జీల పాలనకు చెక్
- బడులపై ప్రత్యేక అధికారుల నిఘా
- ప్రతినెలా బడుల్లో తనిఖీలు
- టీచర్లకు టెన్షన్..
- అధికారుల తనిఖీలు
- పథకాల అమలుపై పకడ్బంది నిఘా
- విద్యాబోధనపై స్పెషల్ ఫోకస్
- బడులపై సర్కారు నజర్
- 2,492 బడులకు పర్యవేక్షణ
- ఎంఈఓలకు అదనపు భారం.. కొత్త నిఘా
- విద్యాశాఖలో స్పెషల్ మానిటరింగ్
- ఏజెన్సీ బడులపైనా ప్రత్యేక దృష్టి
- బడుల నిర్వహణకు కొత్త పర్యవేక్షణ

# బడుల బాగోగులపై.. నిఘా..!

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు, ప్రభుత్వ పథకాల అమలును పకడ్బందీగా పర్యవేక్షించేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక అధికారులను రంగంలోకి దించుతోంది. జిల్లాల వారీగా నియమించే ఈ అధికారులు ప్రతినెలా పాఠశాలలను సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించనున్నారు. ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన, బోధన తీరు, విద్యార్థుల హాజరు, పాఠశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, బ్రేక్‌ఫాస్ట్ పథకం, డిజిటల్ బోధన తదితర అంశాలను తనిఖీ చేయడంతో పాటు నివేదికలను రాష్ట్ర విద్యాశాఖకు అందజేయనున్నారు.

2వ పేజీలో...






### ఎంఈఓలు లేక.. ఇన్‌చార్జీలతోనే

తెలంగాణలో మండల విద్యాశాఖ అధికారుల (ఎంఈఓ) రెగ్యులర్ పోస్టులు దీర్ఘకాలంగా ఖాళీగా ఉండటంతో పాఠశాలల పర్యవేక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 మండలాలకు ఒక్క రెగ్యులర్ ఎంఈఓ కూడా లేకపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలుగా అదనపు బాధ్యతలు అప్పగించి పరిపాలన కొనసాగిస్తున్నారు. కొందరికి రెండు నుంచి నాలుగు మండలాల వరకు అదనపు బాధ్యతలు ఉండటంతో పాఠశాలలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించడం కష్టంగా మారింది. ఖమ్మం జిల్లాలోనూ 21 మండలాలకు రెగ్యులర్ ఎంఈఓలు లేకపోవడంతో ఇన్‌చార్జీలతోనే వ్యవహారం



# విద్యుత్ ఉచ్చుకు.. అటవీ శాఖ బీట్ ఆఫీసర్ బలి

అక్రమ వేటను అడ్డుకునే క్రమంలో విషాదం

ముగ్గురిపై కేసు

**బూర్గంపహాడ్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** అడవి జంతువులను అక్రమంగా వేటాడేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చు అటవీశాఖ ఉద్యోగి ప్రాణాలను బలిగొంది. వన్యప్రాణుల వేటకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు అందిన సమాచారంతో సంఘటనా ప్రాంతానికి వెళ్లిన బీట్ ఫారెస్ట్ ఆఫీసర్ (ఎఫ్‌బీఓ) బానోతు నవీన్ విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందిన విషాద ఘటన బూర్గంపహాడ్ మండలం నకిరేపేట గ్రామ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.

2వ పేజీలో...

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో తదుపరి దశకు సన్నద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా..

అక్టోబర్ 19న తుది జాబితా

నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత ధృవపత్రాలను సమర్పించాలి



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఖమ్మం జిల్లాలో తొలి దశను విజయవంతంగా పూర్తి చేశామని, ఎస్ఐఆర్ ప్రక్రియలో సహకరించిన ప్రజలు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్.ఐ.ఆర్. తదుపరి దశకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై మీడియాతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

16వ పేజీలో...

# 14 మందికి అస్వస్థత

పురుగు మందు స్ప్రే

3లో...



# బడుల బాగోగులపై నిఘా!

## మొదటి పేజీ తరువాయి..

నడుస్తోంది. సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, నివేదికల సేకరణ, ఇతర శాఖాప రమైన పనులతో ఇన్‌చార్జ్ ఎంఈఓలు బిజీగా ఉంటుండటంతో క్షేత్ర స్థాయి పర్యవేక్షణకు సమయం సరిపోవడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**2,492బడులపై నిఘా...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 1,641 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1,084 ప్రాథమిక, 245 ప్రాథమికోన్నత, 312 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇంతటి భారీ విద్యా వ్యవస్థను 23 మండలాల ఇన్‌చార్జ్ ఎంఈఓలతోనే పర్యవేక్షించడం కష్టతరంగా మారింది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో మొత్తం ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు సుమారు 851 ఉన్నవి వీటిలో 68 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు ఇక్కడ 21 మండలాల్లోనూ ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జీ ఎంఈఓ లుగా పర్యవేక్షించడం కష్టతరంగా మారింది.ఈ నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణకు ప్రాధాన్యం ఏర్పడింది.

**ప్రతి నెలా తనిఖీలు**

ప్రత్యేక అధికారులు ప్రతి నెలా జిల్లాల్లో పర్యటించి పాఠశాలల పనితీరును పరిశీలించనున్నారు. ఉపాధ్యాయుల హాజరు, బోధన, విద్యార్థుల సంఖ్య, పాఠశాలల మౌలిక సదుపాయాలు, భోజనం, బ్రేక్ ఫాస్ట్, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ తదితర అంశాలపై ఆరా తీయనున్నారు. పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌ల నిర్వహణ, డిజిటల్ బోధన, ముఖ గుర్తింపు హాజరు, అపార్ నమోదు వంటి కార్యక్రమాల పురోగతిని కూడా పరిశీలించనున్నారు.వెనుకబడిన విద్యార్థు లపై ప్రత్యేక దృష్టిచదవడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు చేపడుతున్న చర్యలను అధికారులు పరిశీలించనున్నారు. 'తొలిమెట్టు' వంటి కార్య క్రమాల అమలు, విద్యార్థుల ప్రగతి, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపునకు చేస్తున్న ప్రయత్నాలపైనా దృష్టి సారించనున్నారు.

**విద్యార్థులు లేని బడులపైనా..**

గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కొన్ని ప్రాథమిక పాఠశాలలు మూతపడే పరిస్థితి నెలకొంటోంది. ప్రతి మారుమూల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కొనసాగించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న ప్రయత్నాలను ప్రత్యేక అధికారులు పరిశీలించనున్నారు. కొత్తగా ప్రారంభించిన ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణ, ఓపెన్ స్కూల్స్, ఉల్లాస్ కార్యక్రమాల అమలుపైనా నిఘా ఉండనుంది.

**యూనిఫామ్ ఆలస్యంపైనా ఆరా...**

విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు యూనిఫామ్‌లు అందకపోవడంపై కూడా ప్రత్యేక అధికారులు దృష్టి సారించనున్నారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల యూనిఫామ్‌లు అందించాల్సి ఉండగా క్లాత్ సరఫరాలో జాప్యం కారణంగా కుట్టింపు ప్రక్రియ ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థులకు ఎదురవుతున్న ఇలాంటి సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నివేదికలో పొందుపరచనున్నారు.

**ఏజెన్సీ విద్యపై ప్రత్యేక దృష్టి...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక మండలాలు ఏజెన్సీ పరిధిలో ఉండటంతో అక్కడ విద్యాశాఖ పర్యవేక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం అవసరమవుతోంది. ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించి డీఈఓ పోస్టు ఖాళీగా ఉండటంతో గిరిజన సంఘాల నుంచి పోస్టు భర్తీ చేయాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏజెన్సీ విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతూ ఐటీడీఏ పీవో బి. రాహుల్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

ప్రత్యేక అధికారుల నియామకంతో ఎంఈఓల కొరత వల్ల ఏర్పడుతున్న పర్యవేక్షణ లోటును కొంతమేర పూడ్చడంతో పాటు పాఠశాలల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలులో జవాబుదారీతనం పెరిగే అవకాశం ఉంది. ప్రతి నెలా క్షేత్రస్థాయి తనిఖీలు ఉండటంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

# విద్యుత్ ఉచ్చుకు అటవీశాఖ బీట్ ఆఫీసర్ బలి

## మొదటి పేజీ తరువాయి..

ఈ ఘటనకు సంబంధించి ఎస్సై మేడాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... నకిరేపేట గ్రామ పరిధిలో కొంతమంది వ్యక్తులు అడవి జంతువులను వేటాడేందుకు అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు అటవీశాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో డీఆర్‌ఓ కురుసం అనార్కలి, ఎఫ్‌బీఓ బానోతు నవీన్‌తో పాటు అటవీశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యుత్ తీగలను గుర్తించడంతో పాటు సంబంధిత వ్యక్తుల కోసం గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు ఎఫ్‌బీఓ బానోతు నవీన్ తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. అక్రమ వేటను అడ్డుకునే విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన ఉద్యోగి ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంతో అటవీశాఖలో విషాదం నెలకొంది. నవీన్ మృతికి కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్‌ఓ కురుసం అనార్కలి బుధవారం బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అడవి జంతువులను చంపేందుకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాల్వంచ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగలను ఏర్పాటు చేయడం వన్యప్రాణులతో పాటు మనుషుల ప్రాణాలకు సైతం తీవ్ర ప్రమాదకరంగా మారుతోంది. ఈ ఘటనలో వేట కోసం ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు ఉన్న విద్యుత్ ఉచ్చే అటవీశాఖ ఉద్యోగి ప్రాణాలను బలిగొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అక్రమ వేటను అరికట్టడంతో పాటు ఇలాంటి ప్రమాదకర విద్యుత్ ఉచ్చులను ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆలయ భూముల రక్షణకై నిరాహార దీక్ష

**-సమస్య పరిష్కరించే వరకు దీక్ష విరమించేది లేదు**

**-మహా రుద్ర సేన వ్యవస్థాపకులు కొండా చరణ్**

**చర్ల,ఆగస్టు12,(ప్రభాతవార్త):**

మండలంలోని సాయిబాబా గుడి పక్కన సర్వే నెంబర్ 117 లో ఉన్న శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి విడిపించాలని డిమాండ్ చేస్తూ మహారుద్ర సేన వ్యవస్థాపకులు కొండా చరణ్ బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం కొందరు ఆక్రమణకు పాల్పడి అక్రమంగా ఇల్లు నిర్మించి నివాసం ఉంటున్నారు.అట్టి విషయాన్ని రెండు సంవత్సరాల క్రితం నుంచి ఇప్పటివరకు రెవెన్యూ అధికారులకు ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ కు ఎన్నిసార్లు విన్నవించిన 50 సార్లు పైగా వినతి పత్రాలు ఇచ్చిన కనీసం ఆక్రమణదారులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అక్రమార్కుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడంలేదన్నారు. సంవత్సరాలు గడుస్తున్న ఆలయ భూములకు రక్షణ కల్పించలేకపోవడం రెవిన్యూ వ్యవస్థ వైఫల్యం అని ఈ రకమైన వైఖరి హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం మండలంలోని యావత్తు ప్రజానీకం హిందూ సమాజం దేవాలయాల కమిటీల వారందరూ కూడా సహకరించాలని దేవాలయ భూముల రక్షణ కోసం జరుగుతున్న నిరాహార దీక్షకు మద్దతు తెలియజేసి బలం చేకూర్చాలని తద్వారా సమస్య పరిష్కారానికి మీ వంతు సహకారం అందించాలని కోరారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు దీక్ష విరమించేది లేదన్నారు. దీక్ష చేపట్టిన కొండా చరణ్ కు శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. మండల యువజన నాయకులు లాయర్ పరిటాల సంతోష్, లోక్ రక్షక్ పార్టీ నాయకులు కొండా ప్రమోద్, మహిళా రక్షక్ సంగ్ జిల్లా ప్రెసిడెంట్ చిట్టిమల్ల సుజాత, మైనారిటీ రక్షక్ సాంగ్ డిస్టిక్ ప్రెసిడెంట్ ఎస్.కె భాష తదితరులు మద్దతు తెలియజేశారు.

# ఆర్యవైశ్య మహాసభల పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్‌గా దోసపాటి చింటూ

**సామాజిక సేవకు దక్కిన గౌరవం**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 12:**

అశ్వాపురం మండలం, గొల్లగూడెం గ్రామానికి చెందిన దోసపాటి చింటూ కు అరుదైన గౌరవం దక్కింది.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభల నూతన కార్యవర్గంలో తాను చేసిన సామాజిక సేవకు గుర్తించి పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కమిటీ నిర్వహణ ఎంపిక జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల కాల పరిమితిలో మహాసభ అభివృద్ధికి,ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి, నేను చేపట్టే అన్ని కార్యక్రమాలకు మీ సంపూర్ణ సహాయ, సహకారాలు,అందించి ఆర్యవైశ్య జాతి ఆర్థిక, సామాజిక, రాజకీయ, వైభవం కు కృషి చేస్తారని ఆశించారు.దోసపాటి చింటూ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ నాయకులకు పెద్దలకు అదే విధంగా నాకు అన్ని విధాలుగా అండగా ఉంటూ అహర్నిశలు నా శ్రేయస్సు కోరే దోసపాటి కుటుంబ సభ్యులైన దోసపాటి వెంకటేశ్వరావు బ్రదర్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మూడు నెలల జీతాలు విడుదల చేయాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త ఆగస్టు 12**

తెలంగాణ మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు రథం గుట్ట వద్ద చేపట్టిన దీక్ష శిబిరం రెండో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి సందర్శించి మిషన్ భగీరథ కార్మికులకు సంఘీభావం తెలిపారు. నెలల తరబడి జీతాలు అందకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు తాగునీటిని అందించే మిషన్ భగీరథ సేవల్లో కీలకంగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కర్నే రవి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలను తక్షణమే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.




# గిరిజన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**భద్రాచలం, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో, మరింత బాధ్యతగా పనిచేయాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు. భద్రాచలం బి.ఎడ్. కళాశాలలో ఉద్దీపకం-3 కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు.గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి అభివృద్ధి చేయడమే ఉద్దీపకం-3 లక్ష్యమన్నారు. వర్క్‌బుక్ ద్వారా గణితంలోని ప్రాథమిక భావనలను సులభంగా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. పుస్తకంలోని అంశాలకే పరిమితం కాకుండా వస్తువులు, చిత్రాలు, బోధనాభ్యసన సామగ్రి (టీఎల్ఎం), రోజువారీ జీవిత ఉదాహరణలతో బోధన చేపట్టాలన్నారు.ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి బోధనా పద్ధతులను మార్చుకోవాలని, ముఖ్యంగా నెమ్మదిగా నేర్చుకునే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గణితంపై విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించి, ఆసక్తిని పెంచేలా బోధించాలని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని కోరారు.కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. చందన, భద్రాచలం ఏసీఎంవో బి. రమేష్, ఖమ్మం ఏసీఎంవో రాములు, బి.ఎడ్. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ భవాని, ఆర్పీలు అలివేలు మంగతాయారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో మాక్ ఎన్నికలు

**కార్యక్రమానికి హాజరైన అడిషనల్ డి.సి.పి.రామానుజం**

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 12, ప్రభాతవార్త**

స్థానిక శ్రీనగర్ కాలనీ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ లో మాక్ ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఖమ్మం అడిషనల్ డి.సి.పి.రామానుజం ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించుటకు నిర్వహించిన మాక్ ఎన్నికలు "లీడర్ లాంఛ్!!2026" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.రామానుజం అడిషనల్ డి.సి.పి ఖమ్మం విచ్చేసి స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థి ఎన్నికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డి.సి.పి బి.రామానుజం మాట్లాడుతూ... రెజొనెన్స్ స్కూల్‌ను శ్రీనగర్‌లో స్థాపించి నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. భారత్‌దేశ భవిష్యత్తు మరియు ఆస్తి విద్యార్థులు మరియు యువత అని ఈ దేశానికి మంచి నాయకత్వాన్ని అందించే శక్తి విద్యార్థులకు ఉందని ఆకాంక్షి ంచారు. భారతదేశ ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంత విలువైనదో తెలియజేస్తూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొనుటకు మాక్ ఎన్నికలు నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరుస్తూ కొండా శ్రీధర్ రావు విద్యార్థుల పట్ల చూపిస్తున్న ముందు చూపును అభినందిస్తూ విద్యార్థులు ఉన్నత పౌరులుగా భావిభారత నిర్మాతలుగా ఎదుగుతారని కాంక్షి స్తూ పోటీలో ఉన్న విద్యార్థి నాయకులకు అభినందనలు, ఆశీస్సులు తెలియజేశారు. డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులకు భారతదేశ ఎన్నికల విధానాలను పరిచయం చేస్తూ వారిలో ఎన్నికల పట్ల అవగాహనను, ప్రత్యక్ష అనుభూతిని కలిగిస్తూ ప్రజాస్వామిక విలువలను నాయకత్వ లక్షణాలను మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందింపజేస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది సమసమాజాన్ని నిర్మించటమే ధ్యేయంగా కృషిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యమే లక్ష్యంగా తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఆగస్టు 12:**

అశ్వాపురం మండల రెవెన్యూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తహసీల్దార్ సూర్య ప్రకాష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే పనులను పర్యవేక్షిస్తున్నారు.వర్షాకాలం కావడంతో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యాలయం చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు.దోమల నివారణ కోసం బ్లీచింగ్ తదితర పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు పరిశుభ్రమైన వాతావరణంలో తమ పనులు సులభంగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు.కేవలం పంద్రాగస్టు వేడుకల కోసమే కాకుండా,ప్రజల ఆరోగ్యం,సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని కార్యాలయాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ సూర్య ప్రకాష్ తెలిపారు.కార్యాలయ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి కార్యాలయ పరిసరాల పరిశుభ్రతపై తహసీల్దార్ తీసుకుంటున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అడవిమల్లెల గురుకుల పాఠశాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

## ఎలుకల నిర్మూలనకు తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలి

పెనుబల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం అడవిమల్లెల గురుకుల పాఠశాలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఐఏఎస్ బుధవారం పరిశీలించారు. సోమవారం, మంగళవారం నాడు పాఠశాల విద్యార్థినిలను ఐదుగురు ని ఎలుకలు కొరకటం లంకాసాగర్ పి హెచ్ సి లో చికిత్స అందించటం జరిగింది. పత్రికల్లో కథనాలు రావటంతో సబ్ కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, వసతి గృహంలోని పరిస్థితులను పరిశీలించి, పాఠశాల సిబ్బంది విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎలుకల నిర్మూలనకు తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహం మరియు ఇతర ప్రాంతాల్లో ఎలుకలు ప్రవేశించకుండా దెబ్బతిన్న మెష్‌లను వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట కొత్త మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పాఠశాల, వసతి గృహ ప్రాంగణాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని నిరంతరం పర్యవేక్షి ంచాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, క్రమం తప్పకుండా పెస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష ్యం ఉండకూడదని, అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఎలుకల నిర్మూలన, మెష్ మరమ్మతులు తదితర అవసరమైన పనులను వెంటనే పూర్తి చేసి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ వీర భద్రనాయక్, ఎంపీడీఓ వీరాస్వామి, పి ఆర్ ఏ ఇ రమేష్, పిహెచ్ సి వైద్యులు, కిరణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల లో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ లీడర్ ధారా రాజీవ్ జన్మదిన వేడుకలు

కల్లూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త



కల్లూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ లీడర్ ధారా రాజీవ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లను అందజేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సంతాన వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ ధారా రంగా (కాంగ్రెస్ రంగా,) కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లు యాసా శ్రీకాంత్ నాగమణి , శీలం కృష్ణారెడ్డి కోటేశ్వరి, గుండ్ల పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బన ప్రభాకర్, బొప్పన శ్రీనాథ్, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, పసుమర్తి శీను, చిత్తలూరి నరేష్, బాలశౌరి, తోట జనార్ధన్, కేవీ, ఎనుముల రాము, షేక్ బాజీ, షేక్ అఫ్రోజ్, మైనార్టీ సీనియర్ నాయకులు పొన్నూరు వెంకటేశ్వర్లు, పసుపులేటి శీను, రేపాకుల రామకృష్ణ, తోట సుబ్బారావు, బొల్లం ఉపేందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కళాశాల స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేశారు.

# పుల్లయ్య బంజర గ్రామంలో మంచినీటి చేతిపంపుకు మరమ్మతులు

కల్లూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామం లో గల రామాలయం వద్ద గత కొన్ని రోజులుగా పాడైపోయిన మంచినీటి చేతిపంపుకు కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్, కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి సహకారంతో బుధవారం మరమ్మతులు పూర్తి చేయించారు. 10వ వార్డు కౌన్సిలర్ పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు, 11వ వార్డు కౌన్సిలర్ కిష్టంశెట్టి లక్ష్మి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఈ రిపేరు పనులను దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం బంజర్ లో సీతారాం ఏచూరి జయంతి

పెనుబల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త



సిపిఎం ఆల్ ఇండియా జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారామ ఏచూరి 74వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని వియం బంజర్ లో గల సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం, సంబంధ వర్గాల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాంతం కృషి చేసిన వ్యక్తి ఏచూరి మహా మనిషి అని అన్నారు. మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు సండే సత్యం, మిట్టపల్లి నాగమణి, మద్ది రజిని, తడికమళ్ళ సునీత, వంగ స్వామి, కలకోట వెంకటేశ్వరరావు, పిట్టల లక్ష్మి , మాదాసు నాగేశ్వరి పాల్గొన్నారు.

# సీఎంఆర్ ధాన్యం సేకరణను పూర్తి చేయండి

## బిజెపి నాయకులు కలెక్టర్కు విజ్ఞప్తి

తల్లాడ ఆగస్టు 12. :ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి సీఎంఆర్ జాప్యం లేకుండా సకాలంలో ఎఫ్సీ ఐకి అందించాలని బిజెపి నాయకులు బుధవారం కలెక్టర్ దివాకర్ టిఎస్ కు వినతిపత్రం అందించారు పెండింగ్లో ఉన్న ధాన్యాన్ని రైతుల ప్రయోజనార్థం సేకరించాలని కోరారు అలాగే తల్లాడ మండలం అన్నారుగూడెం లో ఏ ఏ పోస్టును భర్తీ చేయాలని వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఆపద వెంకటరామారావు పెరిక కిరణ్ హనుమంతరావు రవి బాబు పాల్గొన్నారు

# 9 మంది జూదరులపై కేసు నమోదు

తల్లాడ ఆగస్టు 12: ప్రభాతవార్త

తల్లాడ లోని ఒ పప్పుల మిల్లు జూదం ఆడుతున్న 9 మందిని పట్టుకొని వారి వద్ద నుండి 18 350 నగదు 7 మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు నిత్యం రద్దీగా ఉండే మిల్లుల వద్ద జూదం ఆడుతున్నారంటే వారికి పోలీసులంటే ఎంత భయం భక్తి ఉందో అర్థమవుతుంది ఏది ఏమైనా తల్లాడ పోలీసుల కళ్ళు కప్పి నారాయణపురం తల్లాడ లో పేకాట రాయుళ్ల స్థావరాలను ఏర్పాటు చేసుకుని ఏం చక్కగా పేకాటాడుతున్నట్లు తెలుస్తుంది.

# నేరాలు-దారుణాలు

# పురుగుమందు స్ప్రే

## 14 మంది కూలీలు అస్వస్థ ఇద్దరి పరిస్థితి విషమం

## ఐసీయూలో చికిత్స

## సుజాతనగర్ మండలం కొత్త అంజనాపురంలో ఘటన

కొత్తగూడెం, ఆగష్టు 12 ప్రభాతవార్త:



పంట పొలంలో పురుగుమందు పిచికారీ చేస్తుండగా దాని ప్రభావానికి గురై 14 మంది కూలీలు అస్వస్థతకు గురైన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో చోటుచేసుకుంది. కొత్త అంజనాపురం గ్రామానికి చెందిన నర్రా అజయ్ పంట పొలంలో రెండు రోజుల క్రితం సుమారు 20 మంది కూలీలు కలుపు తీసే పనులు చేస్తున్నారు. అదే సమయంలో పొలం యజమాని పంటకు పురుగుమందు పిచికారీ చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో మందు తుంపర్లు, వాసనకు గురైన కూలీలు అస్వస్థతకు గురయ్యారు. పనులు ముగించుకుని ఇళ్లకు వెళ్లిన అనంతరం కొందరికి వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య లక్షణాలు కనిపించడంతో కుటుంబ సభ్యులు వారిని బుధవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు 14 మందికి చికిత్స అందిస్తున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. మిగిలిన 12 మంది ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం మెరుగ్గా ఉన్నట్లు పేర్కొన్నారు. ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# పాల్వంచలో ఒకేరోజు రెండు చోరీలు

## ఐదు తులాల బంగారం, రూ.30 వేల నగదు అపహరణ

## మార్కెట్ పరిధిలో నాలుగు ఏసీలు చోరీ

పాల్వంచ,ఆగష్టు 12, ప్రభాత వార్త:

పాల్వంచ పట్టణంలో ఒకేరోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు చోటుచేసుకోవడం స్థానికుల్లో ఆందోళన కలిగించింది. ఒడ్డుగూడెం ప్రాంతంలోని ఓ నివాసంలో గుర్తుతెలియని దుండగులు చొరబడి సుమారు ఐదు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.30 వేల నగదును అపహరించినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మరో ఘటనలో పట్టణంలోని మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ఏసీ యూనిట్లు చోరీకి గురైనట్లు సమాచారం. వాణిజ్య సముదాయం లేదా సంబంధిత ప్రాంగణంలో అమర్చిన ఏసీ మిషన్లను దుండగులు అపహరించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఒకేరోజు పట్టణంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు జరగడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీని మరింత ముమ్మరం చేయాలని స్థానికులు కోరుతున్నారు. రెండు ఘటన లకు సంబంధించి పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిసింది.

# రేషన్ షాప్ ల ద్వారా 16 రకాల వస్తువులు పంపిణీ చేయాలి

పెనుబల్లి, ఆగష్టు 12, ప్రభాతవార్త

రేషన్ షాప్ ల ద్వారా 16 రకాలు వస్తువులు పంపిణీ చేయాలని మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, మిట్టపల్లి నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వియం బంజర్ లో ఏర్పాటు చేసిన మండల మహిళా సంఘం సమావేశం లో వారు ఆగస్టు 15 సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో మండలంలో జాతీయ జెండాలు ఎగురవేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మద్ది రజిని తడికమళ్ళ సునీత, అయినంపూడి లావణ్య, రాజబోయిన పద్మ, పిట్టల లక్ష్మి , పరిగడుపు రమణ పాల్గొన్నారు.




# నాణ్యమైన విత్తనోత్పత్తితోనే అధిక దిగుబడులు

**-రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అవగాహన**

**-ప్రత్తి, వరి పొలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన**

బూర్గంపహాడ్, ఆగస్టు 12 (ప్రభాతవార్త): నాణ్యమైన విత్తనమే వ్యవసాయంలో మెరుగైన దిగుబడులకు పునాది అని కృషి విజ్ఞాన కేంద్రం, కొత్తగూడెం నిపుణులు భరత్ పేర్కొన్నారు. మండలంలోని రైతులకు విత్తనోత్పత్తి, పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులపై బుధవారం అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు కేవలం విత్తనాల ఎంపికపైనే కాకుండా, విత్తనం నుంచి మొక్క, మొక్క నుంచి పంట తయారయ్యే వరకు ప్రతి దశలో పాటించాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నిపుణుడు భరత్ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మండలంలోని పలు పత్తి, వరి పొలాలను సందర్శించింది. ఆయా పంటల ఎదుగుదల, పంటల పరిస్థితి, సాగులో రైతులు అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించారు. విత్తనోత్పత్తిలో నాణ్యతను కాపాడేందుకు విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, సరైన సమయంలో విత్తడం, పంటల మధ్య తగిన దూరం పాటించడం వంటి అంశాల ప్రాధాన్యతను రైతులకు వివరించారు. విత్తనోత్పత్తి ప్రక్రియలో ప్రతి దశ కీలకమని నిపుణులు



సూచించారు. నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకోవడం నుంచి పంట కోత వరకు రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పొలంలో ఇతర రకాల మొక్కలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవడం, పంట ఎదుగుదలను క్రమం తప్పకుండా పరిశీలించడం, తెగుళ్ళు, చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించడం ద్వారా నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేయవచ్చని వివరించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు పత్తి, వరి పొలాలను సందర్శించడం కార్యక్రమంలో ప్రత్యేకతగా నిలిచింది. పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన నిపుణులు, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని, పంట సంరక్షణలో శాస్త్రీయ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన కల్పించడం వల్ల నాణ్యమైన విత్తనాల ప్రాధాన్యతపై మరింత అవగాహన పెరుగుతుందని కేవీకే నిపుణులు తెలిపారు. సొంతంగా నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం పెంపొందితే సాగు వ్యయాన్ని నియంత్రించడంతో పాటు నాణ్యమైన పంట ఉత్పత్తికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను, శాస్త్రీయ పద్ధతులను రైతులు అందిపుచ్చుకోవడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చని సూచించారు. రైతుల సందేహాలను అడిగి తెలుసుకుని వాటికి తగిన పరిష్కార మార్గాలను వివరించారు. క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై మరింత స్పష్టత ఏర్పడి, వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి తాతారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, రైతులు గాదె వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ స్థాయి క్విజ్‌కు విద్యార్థులు హాజరయ్యేలా చూడాలి

**-ఉపాధ్యాయులకు పీవో బి. రాహుల్ సూచన**



భద్రాచలం, ఆగస్టు 12 (ప్రభాతవార్త): గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు వారి జ్ఞానాన్ని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఐటీడీఏ స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 7న పాఠశాల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో ప్రతి పాఠశాల నుంచి నలుగురిని ఎంపిక చేసి ఈ నెల 11న ఏటీడీవో స్థాయి పోటీలు నిర్వహించినట్లు పీవో తెలిపారు. ఏటీడీవో స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులతో ఈ నెల 13న భద్రాచలం బీఈడీ కళాశాలలో ఐటీడీఏ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు బీఈడీ కళాశాలకు సురక్షితంగా తీసుకువచ్చి పోటీల్లో పాల్గొనేలా చూడాలని ఆయన సూచించారు. విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించి తమ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్**

భద్రాచలం, ఆగస్టు 12(ప్రభాతవార్త):



గ్రంథాలయాలు విద్యార్థులు, పాఠకులు, ప్రజలకు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. దేశంలో జరుగుతున్న వివిధ విషయాలను తెలుసుకునేందుకు గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బుధవారం గ్రంథాలయ పాలకుల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ శాస్త్ర పితామహుడు కీర్తిశేషులు ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని భద్రాచలం డిగ్రీ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ మిల్టన్ మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న చరిత్ర, విజ్ఞానం, సమకాలీన అంశాలకు సంబంధించిన పుస్తకాలను విస్తృతంగా చదివి తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. గ్రంథాలయ పాలకులు పాఠకులకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి పాలకుడు సుధాకర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ హవీలా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సారపాకలో వివాహిత ఆత్మహత్య

సారపాక ప్రభాతవార్త :గ్రామానికి చెందిన దాసరి లత (38) బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు, మానసికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి అక్క మాదాబత్తుల సుధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎస్సై వి.రామ్మూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**-యూఎస్పీసి**

దుమ్ముగూడెం, ఆగస్టు 12 (ప్రభాతవార్త): దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ విద్యారంగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది మొదటి దశలో భాగంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు ఉపాధ్యాయులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు ఈ వినతి పత్రం ప్రభుత్వానికి అందించాలని వారు కోరారుఅనంతరం యుఎస్పీసీ నాయకులు మాట్లాడుతూ పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలైనా అమలు చేయడం లేదని గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డి.ఎ లు పెండింగ్లో ఉన్నాయని ఉపాధ్యాయ ఉద్యోగుల పెన్షనర్ల కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదని హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం ఆశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని పర్యవేక్షక పోస్టులు భర్తీ చేయాలని కేజీబీవీ మోడల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు 29వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించనున్నామని అప్పటికీ సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతామని తెలిపారు. బుఱారి రాజు,మండల బాధ్యులు రామ్‌చంద్, ఎస్ శ్రీనివాసరావు, ఈ ప్రకాష్ రావు, ఈ లింగమూర్తి, టీ ప్రేమ్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ దుమ్ముగూడెం మండల బాధ్యులు అనుమాటి వెంకటేశ్వర్లు, బి సురేష్ బాబు, బి మంగవేణి, జి సునీత, నాగమణి, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రసాదం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-పర్ణశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఈవో దామోదర్‌రావు**

దుమ్ముగూడెం, ఆగస్టు 12 (ప్రభాతవార్త):



ప్రసాదం పథకం ద్వారా పర్ణశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఈవో దామోదర్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రసాదం పథకం ద్వారా పర్ణశాలలో 7.50 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులను అధికారులు చేపట్టారు. నిర్మాణ పనులు వేగవంతం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈవో సిబ్బందిని ఆదేశించారు. ఏ ఈ ఓ శ్రావణ్ కుమార్, అనిల్ కుమార్, వాసు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# మినీ టీవర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మం, ఆగస్టు 12, (ప్రభాత వార్త):**



మధిరలో మినీ టీవర్క్స్ కేంద్ర ఏర్పాటుకు అవసరమైన అన్ని అంశాలను పరిశీలించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, టీవర్క్స్ సీఈఓ తనికెళ్ల జోగిందర్ లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మధిరలో మినీ టీవర్క్స్ కేంద్రం ఏర్పాటుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ టీహబ్ స్టార్టప్లకు ఇంక్యుబేటర్గా పనిచేస్తూ ఉత్పత్తి రూపకల్పన, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ వంటి అంశాల్లో సహకారం అందిస్తుందని, అదే విధంగా టీవర్క్స్ ఒక ఆలోచనను వాస్తవ ఉత్పత్తిగా మార్చేందుకు అవసరమైన తయారీ, సాంకేతిక సహకారం అందించే సంస్థగా పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల్లో తయారీ రంగంపై ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాలను పక్కా ప్రణాళికతో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కేవలం తరగతి గదుల్లో శిక్షణ ఇవ్వకుండా, తయారీ యూనిట్లు, వర్క్షాప్లను సందర్శించేలా ఫీల్డ్ విజిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన పోర్టబుల్ టూల్స్, యంత్రాలను పాఠశాలలకు తీసుకెళ్లి వాటి వినియోగం, పనితీరును విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించాలని సూచించారు. ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా స్వయంగా ప్రాజెక్టులను రూపొందించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. ఇటీవల స్కైరూట్ సంస్థ చేపట్టిన రాకెట్ ప్రయోగంలో ఉపగ్రహానికి సంబంధించిన కొన్ని భాగాల తయారీలో టీ వర్క్స్ సహకారం అందించిందని వివరించారు. టీ వర్క్స్ తరహా సంస్థలను ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్నామని, నాగాలాండ్, కేరళ, తదితర ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలకు సహకారం అందించినట్లు తెలిపారు. మధిరలో మినీ టీవర్క్స్ కేంద్రం ఏర్పాటుకు సుమారు 1,500 నుంచి 2,000 చదరపు అడుగుల స్థలం అవసరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు జిల్లా విద్యాశాఖ సహకారం, కేంద్రానికి సమీపంలోని కనీసం 20 ప్రభుత్వ పాఠశాలలకు చేరువయ్యే అవకాశం అవసరమని చెప్పారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పాటు సీఎస్ఆర్ సంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో కేంద్రాన్ని నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో టీవర్క్స్ మేనేజర్ డి.రాకేష్, టీ వర్క్స్ ప్రతినిధులు జె. రేవంత్ నాయక్, జి. వంశీ, జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి, జిల్లా యువజన అధికారి సునీల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి/డీడీ సోషల్ వెల్ఫేర్ జి. జ్యోతి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎం. ఫిరంగి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, సంబంధిత శాఖల అధికారులు, ఏటీసీ ప్రిన్సిపాల్ ఖమ్మం, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్, మధిర మున్సిపల్ కమిషనర్, ఈడీఎం, తదితరులు పాల్గొన్నారు.

# 4వ డివిజన్లో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక పర్యటన

**-ప్రజలతో మాట్లాడి పారిశుధ్య సేవలపై వివరాల సేకరణ**

**-రూట్ మ్యాప్,లాగ్బుక్ల పరిశీలన**

**-చెత్త సేకరణకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు**

**ఖమ్మం అర్బన్, ఆగస్టు 12(ప్రభాతవార్త):**



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 4వ డివిజన్లో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్లో పారిశుధ్య నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, కాలువల శుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలతో కమిషనర్ మాట్లాడి ట్రాక్టర్, ఆటోలు ఏ సమయంలో వస్తున్నాయి, ప్రతిరోజూ తమ ప్రాంతానికి చెత్త సేకరణ వాహనాలు వస్తున్నాయా లేదా, కాలువలను ఎప్పుడు శుభ్రం చేశారు, బుష్లను ఎప్పుడు తొలగించారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పారిశుధ్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని నేరుగా ప్రజల నుంచే తెలుసుకున్నారు. అనంతరం పారిశుధ్య జవాన్, వర్కర్లు, డ్రైవర్లతో మాట్లాడి ప్రతిరోజూ ఏ సమయంలో విధులకు హాజరవుతున్నారు, కేటాయించిన ప్రాంతాల్లో ఏ సమయానికి చెత్త సేకరణ చేస్తున్నారు, తమకు నిర్దేశించిన రూట్ మ్యాప్ ఉందా, దాని ప్రకారం వాహనాలు తిరుగుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది నిర్వహిస్తున్న డైలీ రూట్ మ్యాప్ బుక్స్, రూట్ మ్యాప్ రిజిస్టర్లను కమిషనర్ పరిశీలించారు. అలాగే చెత్త సేకరణ వాహనాల లాగ్బుక్ను పరిశీలించి ప్రతిరోజూ ఆటో, ట్రాక్టర్ ఏయే ప్రాంతాలకు వెళ్తున్నాయి, కేటాయించిన రూట్ ప్రకారం చెత్త సేకరణ జరుగుతోందా అనే వివరాలను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం ట్రాక్టర్లు, ఆటోలు తమకు కేటాయించిన రూట్ మ్యాప్ ప్రకారం ప్రతి ఇంటి నుంచి చెత్తను తప్పనిసరిగా సేకరించాలని కమిషనర్ ఆదేశించారు. ఏ ప్రాంతంలోనూ చెత్త సేకరణకు అంతరాయం లేకుండా, నిర్దేశించిన సమయంలో వాహనాలు తప్పనిసరిగా ఆయా ప్రాంతాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా డివిజన్లోని కాలువల్లో పేరుకుపోయిన మట్టి, పూడిక, గడ్డినీ పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా కాలువలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని జవాన్, పారిశుధ్య సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. పారిశుధ్య సిబ్బంది తమకు కేటాయించిన రూట్లో సమయపాలనతో విధులు నిర్వహిస్తూ, ఇంటింటి చెత్త సేకరణను ఎలాంటి అంతరాయం లేకుండా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. వాహనాలు నిర్దేశిత రూట్లో తిరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని నిరంతరం పర్యవేక్షించాలని జవాన్ ని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ఆకస్మిక పర్యటనలు, తనిఖీలు కొనసాగుతాయని, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్

**రఘునాథపాలెం,ఆగస్టు 12 (ప్రభాతవార్త):**



రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మేడిపల్లి సుజాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు పిల్లలని మధ్యాహ్న భోజనాన్ని గురించి అడిగి తెలుసుకుని పిల్లలతో కలిసి భోజనం చేశారు. అలాగే వంట పరిసరాలను, స్టోర్ రూమ్ను పరిశీలించి, అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం బాగుందని, వంట పరిసరాలు స్టోర్ రూమ్ చాలా శుభ్రంగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని గాయత్రి, ఉపాధ్యాయులు రమాదేవి, రమేష్,సోమల, మల్లికార్జున్‌రావు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు అందరూ కలిసి ముకుముడిగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుజాతకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# జాప్యం లేకుండా పెండింగ్లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయండి

**-టిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్**

**-అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలి**

**-జిల్లా కలెక్టర్కు టిజేఎఫ్ వినతి**

**ఖమ్మం ఆగస్టు 12 (ప్రభాత వార్త):**

గతంలో మాదిరిగా ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ యధావిధిగా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్కు టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద,మీడియం,చిన్న పత్రికలు,చానళ్లు, ఇండిపెండెంట్ జర్నలిస్టులకు జిల్లా కేంద్రాలలో,మున్సిపాలిటీ కేంద్రాలలో ఉన్న రిపోర్టర్లకు కార్డులు తగ్గించటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరికీ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం నియోజకవర్గాల ఇన్చార్జిలకు జిల్లా కార్డులు ఇవ్వాలని, వారికి రాష్ట్రస్థాయి బస్సు పాసుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంప్యానల్ ఉన్న కేబుల్ ఛానల్కు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు వివరించారు. పెండింగ్లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా తగినచర్యలు తీసుకోవాలని డి పి ఆర్ ఓ గౌస్ను ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, భాస్కర్, మండల ఉపేందర్, హరీష్, మందటి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, అడపాల నాగేందర్, శాస్త్రి, ఫోటోగ్రాఫర్ రాజు, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, అమరవరపు కోటేశ్వరరావు, ఎస్కే రెడ్డి, రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, గోవింద, రోసి రెడ్డి,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మాధవి, కిరణ్మయి, పెంటి వెంకటేశ్వర్లు, మోహన్, సాయి, గౌరీ శంకర్, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై పోరాడిన చరిత్ర ఎంప్లాయిస్ యూనియన్ దే

## ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఈదురు వెంకన్న

మధిర, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఆర్టీసీ ఆవిర్భావం నుండి నేటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంస్థ అభ్యున్నతి కోసం ఉద్యమ పోరాట బాట నిర్వహించిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ దేనని సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఈదురు వెంకన్న అన్నారు. బుధవారంఖమ్మం రీజియన్ పర్యటనలో భాగంగా బుధవారం కామ్రేడ్ ఈదురు వెంకన్న మధిర డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు కార్మికులు ఘన స్వాగతం పలికారు. సుమారు 150 మంది కార్మికులతో ఆర్వి కాంప్లెక్స్ చౌరస్తా నుంచి మధిర డిపో వరకు




భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిపోలోని వివిధ సెక్షన్లలో పర్యటిస్తూ కార్మికులను కలిసి యూనియన్ కార్యక్రమాలు, భవిష్యత్ పోరాటాలపై ప్రచారం నిర్వహించారు. తదుపరి ఎంప్లాయిస్ యూనియన్ మధిర డిపో ఆధ్వర్యంలో మినీ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఈదురు మాట్లాడుతూ కార్మికుల ఉద్యోగ భద్రత, హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్నది ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే. కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు పొందిన బలమైన యూనియన్ అవసరమన్నారు. అందుకే రాబోయే గుర్తింపు ఎన్నికల్లో బస్సు గుర్తుపై ఓటు వేసి ఎంప్లాయిస్ యూనియన్ను భారీ మెజార్టీతో గెలిపించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా బాధ్యులు రవిబాబు యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పాటి అప్పారావు, రీజియన్ అధ్యక్షులు బి.ఎస్.రెడ్డి, రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.అరుణకుమారి, సహాయ కార్యదర్శి ముదిశెట్టి రామచంద్రరావుమధిర డిపో అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, కార్యదర్శి షేక్ నాగుల్ మీరా కార్మికులు పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక రవాణాపై ముదిగొండ పోలీసుల ఉక్కుపాదం

## ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్

## కేసులు నమోదు

ముదిగొండ ప్రభాతవార్త

ముదిగొండ మండలంలోని పెదమండవ గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను ముదిగొండ పోలీసులు సీజ్ చేశారు. ముదిగొండ ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాల యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకట్ట వేసేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ స్పష్టం చేశారు.

# టిడిపికార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందజేత

## ఇన్సూరెన్స్ తో టీడీపీ కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న అధిష్టానం

మధిర, ఆగస్ట్ 12 ప్రభాతవార్త



అగ్ని ప్రమాదానికి గురై మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి పార్టీ అధిష్టానం ఇన్సూరెన్స్ కింద రూ 5 లక్షలను ఆ పార్టీ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటీవలి మధిర పరిధిలోని మాటూర్ పేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మాదాల నారాయణరావు సతీమణి మాదాల రమ ఖమ్మంలోని వారి నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే కాగా మృతురాలికి టీడీపీ సభ్యత్వం నమోదు అయి ఉండడంతో టీడీపీ సభ్యత్వ ప్రమాద బీమా నుండి బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం పార్టీ అధినాయకత్వం మంజూరు చేసింది కాగా పార్టీ ప్రమాద బీమాకు లబ్ధిదారులు దరఖాస్తు చేసిన నాటి నుండి ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ డా.వాసిరెడ్డి రామనాథం ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వం తో మాట్లాడి లబ్ధిదారునికి ప్రమాద బీమా నుండి సహాయం అందేలా కృషి చేశారు. నేడు ఆ భీమా డబ్బులు లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో జమ కావడం తో టీడీపీ అధినాయకత్వానికి అలానే వారికి అండగా నిలిచిన డా.వాసిరెడ్డి రామనాథం బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు తో ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసి టీడీపీ కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు , ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి డా.వాసిరెడ్డి రామనాథం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యు ఎస్ పిసి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

బోనకల్, ప్రభాతవార్త :



ప్రజా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ యూఎస్పిసి ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించి తాసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డీఏలను ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, బీసీ గురుకుల టైం టేబుల్ ను మార్చాలని, కేజీబీవీ సర్వ శిక్ష అభియాన్ ఉపాధ్యాయ ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేయాలని, సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, ప్రమోషన్లు బదిలీలు నిర్వహించాలని,010 హెడ్ ద్వారా గురుకుల ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు, మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల కోశాధికారి పి. నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, బి సౌభాగ్య లక్ష్మి , టిపిటిఎఫ్ నాయకులు యాకూబ్ పాషా, నాగుల్ మీరా ,సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహా, మండల కార్యదర్శులు కే సురేష్, సిహెచ్ కోటేశ్వరరావు, రేఖం. శీను, బత్తుల నరసింహారావు, గోపిచంద్, ఎన్ నాగ మహేష్, సురేష్, కే వెంకటేశ్వర్లు, బిందు, శ్రీదేవి, పి. రాణి, వేమ రత్నకుమారి,మేరీ,పావని, పద్మావతి, శ్రీలక్ష్మి , విజయలక్ష్మి , సరస్వతి, హరికృష్ణ, భాషా బ్రహ్మం సత్యానందం, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం

బోనకల్, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయదినోత్సవాన్ని , ఎఫ్ ఆర్ రంగనాథన్ 134 జయంతిసందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లింగం నేని నళిని శ్రీ అధ్యక్షతన బుధవారం జరిగింది సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాలు ఉండే ప్రదేశం కాదు. అది జ్ఞానానికి నిలయం, విజ్ఞానాన కి కేంద్రం, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం. ఒక మంచి పుస్తకం మనకు మంచి స్నేహితుడిగా ఉంటుంది మనకు తెలియని విషయాలను పుస్తకాలు తెలియజేస్తాయి. మన ఆలోచన శక్తిని పెంచుతాయి. మంచి చెడులను గుర్తించే వివేకాన్ని కలిగిస్తాయి. చరిత్ర తెలుసుకోవడానికి విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి పుస్తకాలు ఎంతో సహాయపడతాయి అని తెలియజేశా. కళాశాల గ్రంథ పాలకులు అనుముల మోహన్ మాట్లాడుతూ ఈరోజు ఎస్ఆర్ రంగనాథన్ 134వ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆయన కృషి ఫలితంగానే మన భారత దేశంలో గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. ఇంటర్మీడియట్ విద్యార్థులు జీవితంలో గ్రంథాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. పాఠ్యపుస్తకాలతో పాటు సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, పోటీపరీక్షలు సంబంధించిన పుస్తకాలు, జీవిత చరిత్రలు, వార్తాపత్రికలు ముఖ్యమైన మ్యాగజైన్లు చదవడం ద్వారా మన జ్ఞానాన్ని విస్తృతం చేసుకోవచ్చు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా మన జీవితంలో భాగమయ్యాయి, వాటిని పూర్తిగా దూరం చేసుకోవాల్సిన అవసరం లేదు. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పుస్తకానికి కూడా ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలి అని అన్నారు. తర్వాత లైబ్రరీ యన్ మోహన్ సార్ ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, కళాశాల సిబ్బంది పంభి.లక్ష్మీ కాంతం,పున్నాం. రామకృష్ణ, మొగిలి.రమేష్, సారా రాజేంద్ర, తగరం. యశోద, యా డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ కమిటిలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత

నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల కమిటీలలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ కమిటీ ఎన్నికల నేలకొండపల్లి మండల ఇంచార్జ్ బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూపీసీసీ ఆదేశాల మేరకు గ్రామ స్థాయి కమిటీలతో పాటు అనుబంధ సంఘాల కు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో కష్టపడ్డ వారికి ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కమిటీ లలో యువతకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి కమిటీలే కీలకం అన్నారు. అందుకే గ్రామ కమిటీలు వివాదాలు లేకుండా ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 20వ తేదీ లోపు కమిటి లను పూర్తి చేయాలన్నారు. గ్రామ, కమిటిలతో పాటు అనుబంధ సంఘాల కమిటి లను కూడ ఎన్నుకోవాలని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ప్రతీ కార్యకర్త తప్పకుండా పాటించాలన్నారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, యడవల్లి నాగరాజు, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, నల్లాని మల్లిఖార్జునరావు, కడియాల నరేష్, వివిధ గ్రామాల పంచాయతీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు

# అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..**

**రెండు, మూడు రోజుల వర్షాలను చూసి అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేయొద్దు**

**భూగర్భ జలాలను పొదుపుగా వినియోగిస్తూ త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలి**

**ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి..**

**మీడియాకు కలెక్టర్ సూచన**

**ఎల్‌నినో పరిస్థితులపై కలెక్టరేట్ లో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ఎల్‌నినో పరిస్థితులు, జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల అంచనాలు, జిల్లాలో నెలకొన్న పరిస్థితులను కలెక్టర్ వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసిన వెంటనే సాధారణ వర్షపాతం ఉంటుందని భావించి రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు వెళ్లవద్దని సూచించారు. ఆకాశంలో మేఘాలు ఏర్పడినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు.రైతులు వర్షాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో నీటి లభ్యతను కూడా దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా నీటి ఆధారిత పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.భూగర్భ జలాలు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయిగత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టాలు సుమారు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయని కలెక్టర్ తెలిపారు. బోర్లు ఉన్నాయనే కారణంతో వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు భావించవద్దని సూచించారు. రానున్న నెలన్నర రోజుల్లో భూగర్భ జలాల లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని రైతులు ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైన వనరులని, అందుబాటులో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే జూలై వరకు అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు భవిష్యత్తులో ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుకు ప్రాధాన్యప్రస్తుతం జిల్లాలో రైతులకు పొద్దు తిరుగుడు, పప్పుధాన్యాలు, కంది, పెసర తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. పప్పు ధాన్యాల విత్తనాలను రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని అన్నారు.లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని కోరారు.సత్తుపల్లి ప్రాంతంలో రైతులు విస్తారంగా వరి సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అక్కడి రైతులకు ఇప్పటికే పలుమార్లు వరి సాగు చేయవద్దని సూచించామని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితిపై వాస్తవ సమాచారాన్ని రైతులకు చేరవేయడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు.వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను మీడియాకు అందించాలి..జిల్లాలో నమోదవుతున్న వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని క్రమం తప్పకుండా మీడియాకు అందించాలని కలెక్టర్ సీపీఓను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతపై ప్రజలకు, రైతులకు ఎప్పటి కప్పుడు వాస్తవ సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ముందస్తు అవగాహన కల్పించడం ద్వారా అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును నియంత్రించవచ్చని, తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతమేర నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు.వర్షపు నీటి సంరక్షణకు ప్రత్యేక చర్యలుజిల్లాలో సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో సుమారు 80 వేల మంది రైతులను ఫామ్ పాండ్ల నిర్మాణానికి గుర్తించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు సుమారు 3 వేల మంది రైతులు ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకారం తెలిపారని, అంగీకారం తెలిపిన రైతుల పొలాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన రైతులను కూడా ఫామ్ పాండ్ల నిర్మాణానికి అంగీకరించేలా అధికారులు అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వ భవనాల్లో వర్షపు నీటి సంరక్షణ కోసం రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వర్షాకాలం పూర్తయిన తర్వాతే కరువు పరిస్థితులపై నిర్ణయంప్రస్తుతం జిల్లాలో తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని నిర్ధారించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత విధానాల ప్రకారం వర్షాకాలం పూర్తయిన అనంతరం మాత్రమే వర్షపాతం, పంటల పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించి తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.అనంతరం పాత్రికేయులు ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం, భూగర్భ జలాలు, పంటల సాగు, రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు, నీటి సంరక్షణ, తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, అధికారులు,పాల్గొన్నారు

# గురివింద....గుర్తొస్తుంది

## దొంగే దొంగ దొంగ అన్నట్టుంది

ఇల్లందు,ఆగస్టు 12, ప్రభాతవార్త:

గురువింద సామెత తన వెనకాల ఉన్న నలుపుని గుర్తించకుండా ఇతరులపై నిందలు వేయడంతో పాటు దొంగే దొంగ దొంగ అన్న సామెత కూడా అచ్చం కనక రాజు విడుదల చేసిన ప్రకటన అచ్చు గుద్దినట్టు సరిపో తుంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు ఇటీవల రాష్ట్ర స్థాయిలో మారు మోగిన పేరు సిండికేట్ కనకరాజు అలియాస్ నకిలీ బంగారు రాజు.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ గల్లీలో సిండికేట్ గురించి చర్చించుకున్న ఏ వైన్స్ దగ్గర మాట్లాడిన వినిపించిన ఒకే ఒక పేరు సిండికేట్ కనకరాజు అలియాస్ నకిలీ బంగారు రాజు. ఆ స్థాయిలో తన ఇంటి పేరునే మరిపించే విధంగా మర్చిపో యారా సిండికేట్ నడిపించి సిండికేట్ కనకరాజు అలియా స్ నకిలీ బంగారు రాజుగా పేరు ప్రఖ్యాతలుగాంచిన సిండికేట్ వ్యవస్థాపకుడు గత రెండు మూడు రోజులుగా సిండికేటుతో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారని, క్వార్టర్ బాటిల్లో నీళ్ల కలిపి కల్తీ మద్యాన్ని మద్యం ప్రియులకు అందజేస్తున్నారని, ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారని ప్రకటనలను విడుదల చేయడం చూసి చదివి నవ్వుకుంటున్నారు. తాను చేసిన పనుల నుంచి తప్పించుకునేందుకు తనపై వస్తున్న ఫిర్యాదులు ఆరోపణ నుండి తప్పించుకునేందుకు ఇతరులను దొంగ దొంగ సిండికేట్ మాయాజాలం కలిసి మద్యం అంటూ ప్రకటన విడుదల చేయడం విడ్డూరంగా ఉందని అంటున్నారు.

**15 ఏళ్లుగా సిండికేట్ రారాజు ఈ కనకరాజు**

దొంగే దొంగ దొంగ అన్న చందంగా కనకరాజు వ్యవహార శైలి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. సిండికేట్కే పురుడు పోసిన కనకరాజు నేడు ఇల్లందులో జరుగుతున్న మద్యం సిండికేట్ వ్యవహారంపై అమాయకంగా మాట్లాడడంతో పాటు ప్రకటన విధులు విడుదల చేయటం హాస్యాస్పదంగా ఉంది. ఇల్లందుతో పాటు తనకు పరిచయాలు ఉన్న ఖమ్మం కొత్తగూడెంలో సైతం సిండికేట్ పై దశాబ్దన్నర కాలంగా ఇల్లందు సిండికేట్ సృష్టికర్త కనకరాజు తన హవాను కొనసాగించాడు. లాటరీ పద్ధతిలో ఎవరికి మ్మధ్య దుకాణాలు వచ్చిన వారిని మంచిగా చేసుకొని లాభాల ఆశ చూపి, ఆయన కండిషన్లకు అంగీకరించకుండా సొంతగా దుకాణం నడిపిస్తే వారి సరుకు అమ్ముడుపోకుండా ఎం ఆర్ పి కంటేతక్కువ ధరలకు విక్రయించి ఘనుడు ఈ





కనకరాజు వారినీ తన దారికి తెచ్చుకుని నయానో భయానో మంచిగా చేసుకున్న ఘనుడు ఈ కనకరాజు ఇలా ఇల్లందులో ప్రారంభమైన మద్యం సిండికేట్ వ్యవస్థ అంచలంచలుగా రెండు ఉమ్మడి జిల్లాలకు పాకేల చేసిన మద్యం సిండికేట్ వ్యవస్థాపకుడు ఈ నకిలీ బంగారు రాజు మద్యం సిండికేట్ చేసి అధిక ధరలకు అమ్ముతు న్నారు ప్రజల ప్రాణాలతో చెలగాటం మారుతున్నారని ప్రకటన విడుదల చేయడం చూసి నవ్వుకుంటున్నారు.

**మద్యం డోర్ డెలివరీ వ్యవస్థ కు ఆజ్యం పోసింది ఈ కనకరాజుహయాంలోనే..**

సిండికేట్ వ్యవస్థాపకుడైన నకిలీ బంగారు రాజు ఏకంగా మందును మద్యం బాబుల వద్దకి అందుబాటు లోకి ఉండే విధంగా మండలంలో వివిధ ప్రాంతాల్లో బెల్ట్ షాప్ నిర్వాహకులు ఇంటి వద్దకే ఆటోల ద్వారా మద్యాన్ని సరఫరా చేసిన ఘనుడు కనకరాజు. ఐదారు ఆటోలను పెట్టి మధ్యాన్ని నేరుగా విక్రయ దారులకి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయటం ఈయన సిండికేట్ వ్యవస్థలో కీలకమైన ఘట్టం ఇది.

**తాయిలాల పంపిణీకి ఆద్యం పోసింది ఆయనే...**

సిండికేట్ మద్యం వ్యాపారానికి ఎవరు అడ్డు చెప్పవద్దని ముందుగా ఎక్సైజ్ పోలీసులకు, సాధారణ పోలీసులకు కరెన్సీ కట్టలను పంపిణీ చేయడం ప్రారంభించారు. ఇదే తరహాలో తన వ్యాపారాన్ని ప్రచురితం చేయకుండా ఉండేందుకు నాలుగో స్తంభం నిర్వాహకులకు యాడ్స్ సర్క్యులేషన్ రూపంలో నగదు చెల్లింపు చేశారు. ఇక తన వ్యాపారానికి అండదండలుగా ఉండాలన్న ఉద్దేశంతో స్థానికంగా ఉన్న రాజకీయ పెద్దలకు సైతం ప్రజా ప్రతినిధులకు నగదు పంపిణీ చేసేవారు. తన వ్యాపారాన్ని కొనసాగించేందుకు ఈ ముడుపుల చెల్లింపు కార్యక్రమం చేపట్టిన ఆయనే ఇప్పుడు తానేం తప్పు చేయలేదని తన వ్యాపారానికి పై శాఖలు అధికారులు ప్రజాప్రతినిధులు అడ్డుగా ఉన్నారని ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా ఉంది.

**సమాచారాన్ని చేరవేసే ఆంతరంగిక మిత్రుడు ఎవరు...?**

ఇల్లందులో జరుగుతున్న మద్యం సిండికేట్ వ్యవహారం కనకరాజుకు సంబంధించిన చర్చ అంశాలను నకిలీ బంగారు రాజుకు చేరవేస్తున్న ఆంతరంగిక రహస్య వ్యక్తి ఎవరు అనేది నాయకుల్లో కార్యకర్తలు ఆందోళన మొదలైంది. ఎమ్మెల్యేకు సన్నిహితంగా ఉంటూ క్యాంప్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ కనకరాజు అలియాస్ సిండికేట్ నకిలీ బంగారు రాజు అని ముద్ర వేయించుకున్న వ్యక్తికి ఓ పాఠశాల నిర్వాహకుడి అండదండలు పుష్కలంగా ఉన్నాయని పట్టణంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. తనకు సంబంధించి ఇప్పటివరకు విడుదలైన వీడియోలతో పాటు అన్ని అంశా లను అన్ని గ్రూపుల్లోకి తన అను స్నేహితులు వ్యక్తులు సహకారంతో సోషల్ మీడియాలో ప్రచారం చేయిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యక్తి నిత్యం క్యాంపు కార్యాలయం వద్ద తన అనుచరులతో ఎమ్మెల్యే కు సన్నిహితంగా ఉంటున్నట్టుగా వ్యవహరిస్తూనే ఇక్కడ జరుగుతున్న అంశాలన్నింటిని కనకరాజుకి చేరవేస్తున్నారని గుసగుస లాడుతున్నారు. విద్యాబుద్ధులు చెప్పుకోవాల్సిన వ్యక్తి ఇలాంటి కొరియర్ వ్యవస్థకు పాల్పడటం ఏంటి అని చర్చించుకుంటున్నారు.

**సామెతలకు నిలువుటద్దం కనకరాజు**

**మద్యం డోర్ డెలివరీ సృష్టికర్త ఆయనే**

**ఎక్సైజ్,పోలీస్ రాజకీయ పత్రిక రంగాలకు ఎర...**

**వ్యవస్థాపకుడే సిండికేట్ పై ఆరోపణలు...**

**నవ్వుకుంటున్న ఉమ్మడి జిల్లా మద్యం బాబులు**

**సిండికేట్ సృష్టికర్తకు ఆంతరంగిక మిత్రుడు ఎవరు..?**

**ఇల్లందు మద్యం సిండికేట్ రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది...**

దాదాపుగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అనధికారిక మద్యం సిండికేట్ వ్యవహారం కొనసాగుతున్నప్పటికీ ఇల్లందులో జరుగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారం రాష్ట్రంలోని తీవ్ర చర్చనీ అంశానికి దారితీసింది. వీరి వ్యాపారం మధ్య జరిగిన విభేదాలు రాజకీయ అంశాలు పదవుల పంపిణీ ఆర్థిక లావాదేవీల అంశాలు రెండు వర్గాల మధ్య సదాభిప్రాయం లేకపోవడంతో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేయడం మొదలు పెట్టుకొని చివరకు ఇల్లందు పరువును రాష్ట్రవ్యాప్తంగా తీస్తున్నారని ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. మద్యం సిండికేట్ పై ఇల్లందుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఏ వ్యక్తిని కదిలించిన ఎవరు దీని వ్యవస్థాపక నిర్వాహకుడు అని అంటే నిద్రలో సైతం లేచి చెప్పే వ్యక్తి పేరు కనకరాజు అలియాస్ నకిలీ బంగారు రాజు. నేడు ఆయన్ని సిండికేట్ మద్యం కల్తి ఎంఆర్పి ధరలు అంటూ తనను ఫలాన అధికారులు ఫలానా ప్రజాప్రతినిధులు బెదిరించారు అంటూ ప్రకటనలు వీడియోలు విడుదల చేయడంపై గురువింద సామెతను గుర్తు చేసుకుంటూ నవ్వుకుంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

# ఐటీడీఏలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**-బాధ్యతల్లో నిర్లక్ష్యం వద్దు.. పీవో రాహుల్**

**-స్వాతంత్ర్య వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**-అధికారులకు పనుల కేటాయింపు.. సకాలంలో పూర్తి చేయాలి**



భద్రాచలం,ఆగస్టు 12 (ప్రభాతవార్త):

భద్రాచలం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో ఈ నెల 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాలులో యూనిట్ అధికారులతో సమావేశమైన ఆయన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షి ంచారు. కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు, విద్యార్థులు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి కేటాయించిన బాధ్యతలను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.అతిథుల స్వాగతం నుంచి కార్యక్రమం ముగిసే వరకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షి ంచాలని, స్టేజ్ డెకరేషన్, కూర్చునే సీట్లు, మంచినీటి వసతి, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. పత్రికా విలేకరులకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఐటీడీఏ సంక్షేమ పథకాల అమలును ప్రతిబింబించే ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా గ్రామపంచాయతీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, వివిధ పాఠశాలల నుంచి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అధికారులకు, సిబ్బందికి అందజేయనున్న ప్రశంసా పత్రాల కోసం వారి పనితీరును పరిగణనలోకి తీసుకుని అర్హులైన వారి పేర్లను ఎంపిక చేయాలని తెలిపారు.అప్పగించిన పనులను తమ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ బాధ్యతాయుతంగా పూర్తి చేసి జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీవో బి.రాహుల్ స్పష్టం చేశారు.సమావేశంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఉద్యానవనాధికారి ఉదయ్‌కుమార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎస్ఓ సంతోష్, ఏడీఎంహెచ్‌వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, ఏపీవో పవర్ వేణు, జీసీసీ మేనేజర్ జయరాజ్, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం ఏవో నరేందర్, జీపీ క్లర్క్ వంశీతో పాటు ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు, యాభై ఏడు వేలు జరిమానా

**-ప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్**

ఖమ్మం క్రైమ్,ఆగస్టు 12 ప్రభాతవార్త.

పాఠశాలకు వెళ్లిన బాలికను తన మాయ మాటలతో బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి జీవిత కాలం పాటు జైలు శిక్ష, యాభై ఏడు వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ.. మొదటి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు గౌరవనీయ న్యాయమూర్తి డా. పుల్లభట్ల పోగడ కృష్ణ అర్జున్ బుధవారం తీర్పు వెల్లడించారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2023 సెప్టెంబర్ 20న నిందితుడైన సూర్యాపేట జిల్లా, అంజనపురి కాలనీ చెందిన, అప్పుడు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలిక ఇంటి ప్రక్కనే నివాసం ఉంటున్న అల్లి రాకేష్ 22 సం,, పాఠశాలకు వెళ్లిన బాలికను మాయమాటలతో బలవంతంగా బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ సిఆర్.నం. 425/2023.ఎస్ సి.నెం.83/2023.యు/ఎస్ 366,376,506 ఐపిసి, సెక్షన్. పోక్సో చట్టం 2012 కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి వాదించారు. అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ప్రస్తుత ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ తల్లా. రమణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోంగార్డ్ 0తఅయూబ్,చిట్టిబాబును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.





**-ఏకలవ్య మోడల్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు వసతులపై ఆరా**

**-విద్యార్థుల విద్య, ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

# తాలిపేరునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలి

చర్ల, ఆగస్టు 12,(ప్రభాతవార్త):

మండలంలోని తాలిపేరు మద్యతరహ ప్రాజెక్టు ఏకలవ్య మోడల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.మొదట తాలిపేరు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టులోని ప్రస్తుత నీటిమట్టం, నీటి ప్రవాహం,నీటి విడుదల, ప్రాజెక్టు నిర్వహణ సిబ్బంది తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 73.80 మీటర్ల నీటిమట్టం ఉందని ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 74 మీటర్లు అని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుంచి ప్రాజెక్టుకు నీటి ప్రవాహం వస్తుందని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నీటి ప్రవాహం తక్కువగా ఉందని తెలిపారు. ప్రస్తుతం నీటి ప్రవాహం స్థిరంగా లేకుండా పెరుగుతూ, తగ్గుతూ కొనసాగుతోందని, బుధవారం సుమారు 2,200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని, రానున్న రోజుల్లో ఇది మరింత తగ్గే అవకాశం ఉందని అధికారులు వివరించారు.ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు విడుదల చేస్తున్న నీటి వివరాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 200 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ఇరగేషన్ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ద్వారా సుమారు 24 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు వివరించారు. ప్రాజెక్టులో పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, వారి విధులు, ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన సిబ్బంది, గేట్లు, ఇతర యంత్రాంగం నిర్వహణకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, గేట్ ఆపరేటర్లు, పంప్ ఆపరేటర్లను శాశ్వత ప్రాతిపదికన కేటాయించాలని అధికారులు కలెక్టర్‌ను కోరారు.అనంతరం ప్రాజెక్టు కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి కంట్రోల్ రూమ్ ద్వారా ప్రాజెక్టులోని గేట్ల నిర్వహణ నీటి ప్రవాహం నీటిమట్టం తదితర అంశాలను ఏ విధంగా పర్యవేక్షి స్తున్నారనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు గేట్లను నిర్వహించే విధానం, నీటి ప్రవాహంలో మార్పులను గుర్తించే విధానం, ప్రాజెక్టు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి ంచే వ్యవస్థపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డ్యామ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ప్రాజెక్టు భద్రత, నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన వసతులు భోజనం వైద్య సేవలు పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు.



విద్యార్థుల హాజరు శాతం, ఆ రోజు తరగతులకు హాజరైన విద్యార్థుల సంఖ్యను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలను పరిశీలించి, కొంతమంది విద్యార్థులతో పుస్తకాలు చదివించి వారి చదివే సామర్థ్యాన్ని స్వయంగా తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, వసతుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని కిచెన్‌ను పరిశీలించి వంటగదిలో పరిశుభ్రత, వంట చేసే విధానం, ఉపయోగిస్తున్న కూరగాయలు,ఇతర ఆహార పదార్థాల నాణ్యతను విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, రుచి, పరిమాణం ఎలా ఉందనే విషయాలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాల ఆవరణలోని హెల్త్ సెంటర్ అందుబాటులో ఉన్న మందులు మందుల నిల్వ విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను ఏఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయా, ఆరోగ్య సమస్యలు ఏమన్న ఉన్నాయా అని ఆరాతీసారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. కలెక్టర్ వెంట చర్ల తహసిల్దార్ శ్రీనివాసరావు ఇరిగేషన్ డిఈ తిరుపతి విద్యాశాఖ అధికారి పివి రమణ ఎంపీడీవో ఎంపిడివో ఈదయ్య సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాకరవాయి గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

**ముత్యాలమ్మ కు బోనాలు చెల్లించిన గ్రామ ఆడపడుచులు**

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 12**

తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో ముత్యాలమ్మ కు బోనాలు చెల్లించే కార్యక్రమం బుధవారం సాయంత్రం ఆ గ్రామ సర్పంచ్ , పాలకవర్గం గ్రామ పెద్దలు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతి సంవత్సరం శ్రావణమాసం మొదటి వారంలో ముత్యాలమ్మకు బోనాలు చెల్లించే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయబద్ధంగా బోనాల పండుగను గ్రామంలోని ప్రజలు సోదర బావంతో బోనాల వేడుకలు చేసుకుంటారు ఈ కార్యక్రమంలో ఆడపడుచులు , ముత్యాలమ్మకు కొత్త కుండలో బోనం వండి ఆ బోనాలు ఎత్తుకొని చిన్న పెద్ద కులమత భేదాలకు అతీతంగా డప్పు



వాయిద్యాలతో డీజే చెప్పుల్ల స్టెప్పులతో అంగరంగ వైభవంగా వీధి వీధి నుండి మహా జాతరలా బోనాలతో ఆడపడుచులు వచ్చి ముత్యాలమ్మకి బోనాలు చెల్లించారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా పాలకవర్గానికి గ్రామ ప్రజలకు ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలియజేశారు గత రెండు సంవత్సరాల క్రితం నుండి గ్రామ పాలకవర్గం లేనందున కొత్తగా సర్పంచ్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా వచ్చినటువంటి బోనాల వేడుకను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు అలాగే గ్రామ దేవత ముత్యాలమ్మ కరుణించి గ్రామంలోని ప్రజలందరూ మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని , పిల్లా పాపాలను చల్లగా చూడాలని , సకాలంలో వర్షాలు పడకపోయినా ఇక మునుముందు అయినా అమ్మ దయతో వర్షాలు కురిసి వాగులు వంకలు పొర్లి చెరువులు నిండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవతను మనసారా కోరుకుంటున్నానని గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని చిన్న పెద్దలు ఆడపడుచులు అందరూ కూడా మంచి ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొని బోనాల వేడుకను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు .




## విద్యార్థులతో ఘనంగా తిరంగా ర్యాలీ

**దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటిన తిరంగా ర్యాలీ**

**ఇల్లందు, ఆగస్టు 12, ప్రభాత వార్త:**



దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ బీజేపీ ఇల్లందు మండల అధ్యక్షుడు భట్టు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. మాస్టర్ మైండ్స్, సరస్వతి విద్యాలయానికి చెందిన విద్యార్థులు జాతీయ జెండాలను చేతబూని ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టు రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి యువత స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "ముందు దేశం.. తర్వాతే మనం" అనే భావనను విద్యార్థుల్లో పెంపొందించడంతో పాటు, యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యతా స్ఫూర్తిని బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. తిరంగా ర్యాలీకి సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపక బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాలగాని గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి సేనాపతి మురళీకృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాంచందర్, మండల ప్రధాన కార్యదర్శులు రాజేష్, మధు, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పవన్, వంశీ, బుచ్చయ్య, కృష్ణ, లక్ష్మీ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిగ్రామం స్వచ్ఛతకు మారుపేరుగా ఉండాలి

**మండల ప్రత్యేకాధికారి తుంబూరి సునీల్ రెడ్డి మండల పరిషత్ లో అభివృద్ధి పనుల పై సమీక్ష**

**కూసుమంచి, ఆగస్టు 12 (ప్రభాతవార్త) :**

మండలంలోని అధికారులు, సర్పంచులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడమే కాకుండా ప్రతి గ్రామాన్ని స్వచ్ఛతకు మారుపేరుగా తీర్చిదిద్దాలని కూసుమంచి మండల ప్రత్యేకాధికారి తుంబూరి సునీల్ రెడ్డి అన్నారు. కూసుమంచి ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ తాటిపాముల జస్వంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు అభివృద్ధి పనుల పై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రగతి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించగా అధికారులు నివేదికలు



చదివి వినిపించారు. దీనిలో భాగంగా ఉపాధిహామీ నుంచి ఏపీవో అప్పారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండే విధంగా ప్రోత్సహిస్తుందని వివరించారు. అంతేకాదు రైతులకు వ్యవసాయ క్షేత్రాలలో షెడ్డు, ఫాం పాండ్ నిర్మాణానికి సహకారం అందిస్తుందని తెలియజేశారు. విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత సర్పంచ్ లమీద ఆధారపడి ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సాయికుమార్ మాట్లాడుతూ.. గ్రామాలలో తమ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులు ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గడిచిన కాలంలో కోతి, కుక్క కాటు కేసులు అధికంగా వస్తున్నాయని వాటిని నివారించాలన్నారు. అలాగే పాముకాటుకు మండల ఆరోగ్య కేంద్రంలో యాంటీ స్నేక్ వీనమ్ అందుబాటులో ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా వ్యాప్తి చెందే అవకాశం ఎక్కవ ఉన్నందున పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పంచాయతీ రాజ్ విభాగం నుంచి పంచాయితీ కార్యదర్శి కొత్తపల్లి ఉపేందర్ మాట్లాడుతూ పంచాయితీల అభివృద్దే ప్రధాన అంశంగా సర్పంచ్ లు చర్యలు తీసుకునేందుకు 15, 16 ఆర్థిక సంఘంనుంచి కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని సూచించారు. పంచాయతీ కార్యాలయ భవనం లేని గ్రామాల్లో సర్పంచ్ లు చొరవ చూపి వెంటనే నిర్మించుకోవాలని కోరారు. అదే విధంగా అంగన్ వాడీ పై ఐసీడీఎస్ సిడిపిఓ కవిత, ఉద్యాన శాఖ అధికారిణి అపర్ణ, వ్యవసాయ శాఖాధికారిణి ఆర్. వాణి తదితరులు శాఖల వారీగా ప్రగతి పనులను వివరించారు. అనంతరం పలువురు సర్పంచులు ఆయా గ్రామాల్లో ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను సమావేశంలో ఏకరవు పెట్టగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చేస్తామని ప్రత్యేకాధికారి సునీల్ రెడ్డి తెలిపారు.

## సన్నబియ్యాన్ని కొనుగోలు చేసే ప్రైవేట్ వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 12.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి కడుపునిండా బుక్కెడు బువ్వ పెట్టాలనే ఆలోచనతో సన్న బియ్యాన్ని ప్రతి రేషన్ షాపులల్లో పంపిణీ చేస్తున్న క్రమంలో మూడు నెలలకు ఒకసారి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పేదవాడికి పంపిణీ జరుగుతుండగా తిరుమలాయపాలెం మండలంలోని మండలానికి సుదూర ప్రాంతాల్లో ఉన్న పెద్ద పెద్ద గ్రామాలల్లో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు జట్టు కట్టి ఆటోలు,, బొలెరో లాంటి వాహనాలు వేసుకొని ఊర్లల్లోకి వస్తు రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యం కొనుగోలు దందాకు పాల్పడుతూ పేదలకు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఆశ చూపి పేదల దగ్గర నుండి బియ్యాన్ని క్వింటాళ్ళకు , క్వింటాళ్ళే కొనుగోలు చేసి తిరుమలాయపాలెం మండలంలోని కొన్ని గ్రామాల్లోనుండి ప్రక్కనే ఉన్న మహబూబాద్ జిల్లా, సూర్యాపేట జిల్లా ప్రాంతాలకు చెందిన రేషన్ దందాకు పాల్పడుతున్న వారితో జట్టు కట్టి ఇతర రాష్ట్రాలకు అమ్ముతున్నారని గ్రామీణ ప్రాంతాలల్లోని పేద ప్రజలు నివ్వెర పోతున్నారు. నిజమైన పేదవాడికి రేషన్ బియ్యం దొరకట్లేదని పేద ప్రజలు వారి గోడును ఎవరికి చెప్పాలో అర్థం కాక వారి గోడును వారే వెల్లబుచ్చుకుంటున్నారు. ఇదంతా ఇలా ఉండగా కొన్ని గ్రామీణ ప్రాంతాలల్లో రేషన్ దుకాణం వద్ద రేషన్ బియ్యం తీసుకొని బయటకు వచ్చేదే ఆలస్యం రేషన్ బియ్యం దందా ముఠా రేషన్ షాప్ ప్రక్కనే తిష్ట వేసి రేషన్ బియ్యం కొనుగోలు చేయటం గమనార్హం అని కొన్ని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో రేషన్ బియ్యం దందాను అరికట్టే విధంగా మండల అధికారులు చూడాలని , పేదవాడికి రేషన్ షాపుల నుండి ఇచ్చే సన్న బియ్యం పేద వాడికే దక్కేవిధందా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బీరోలు యూనియన్ బ్యాంకు ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**బ్యాంకు మేనేజర్ , ఫీల్డ్ ఆఫీసర్ లకి వినతిపత్రం అందజేసిన సీపీఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను , నాగేశ్వరావు**

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త ఆగష్టు 12.**

తిరుమలాయపాలెం మండల పరిది లోని బీరోలు గ్రామంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు వద్ద బుధవారం సి పి ఐ ఏం రైతుకూలీ సంగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ధర్నానంతరం బ్యాంకు మేనేజర్ , ఆర్ డి వో లకి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా సిపిఎం తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము. శ్రీను మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు పరిధిలో సుమారు 50000 పైగా అకౌంట్లు కలిగి ఉన్నారు కానీ బ్యాంకులో పనిచేయుటకు సరైన సిబ్బంది లేకపోవడం వలన వృద్ధులు , గర్భిణీలు , ఆరోగ్యంగా లేని వారు , అత్యవసర సేవలపై వచ్చే పలు విధాల ప్రజలు గంటలకు , గంటలు గా ఓపిక నశించి , ప్రాణం మీదికి వచ్చినా సరే అక్కడే ఉండి నిలబడి సర్వీసు పొందాల్సిన పరిస్థితి వస్తుందని , అందుకు బ్యాంకు సిబ్బందిని అదనంగా నియమించాలని , అదేవిదంగా వృద్ధులు , వికలాంగులు , వితంతువు రైతుల డబ్బులను హోల్ లో పెట్టొద్దని , యూనియన్ బ్యాంక్ లో రైతులు పట్టాదారి పాస్ పుస్తకాలు పెట్టి బ్యాంకు నుండి అగ్రికల్చర్ లోను తీసుకొనే సందర్భంలో రైతులు వారి పట్టాదారు పాస్ బుక్ , వన్ బీ , ఈ పాహణీ, మొదలగు సర్టిఫికెట్స్ పెడుతున్నా అది సరిపోదంటూ రైతుల ఒరిజినల్ పాస్ బుక్ తాకట్టు పెట్టుకుంటున్నారని ఆలా ఒరిజినల్ పాస్ బుక్ పెట్టుకోవటం వలన వారికి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఒక్కానుంచి గవర్నమెంట్ ఒరిజినల్ పాస్ బుక్ లు బ్యాంకు లు తాకట్టు పెట్టుకోవద్దని జీ వో అమలులో ఉన్నా దానికి విరుద్దంగా మీరు పనిచేయటం ఏమిటని అన్నారు. ఆలా ఒరిజినల్ పాస్ బుక్ పెట్టుకోవద్దని, అదేవిదంగా షూరిటీ లేకుండా రుణాలు ఇవ్వాలని , డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం నుండి ఇచ్చే ప్రత్యేక రుణాలు త్వరగా ఇవ్వాలని , బ్యాంకులో పనిచేసే సిబ్బందిని తక్షణమే నియమించాలని ఆర్బిఐ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. పైన తెలియజేసిన విషయాలు అన్ని ప్రజలకి సక్రమంగా నెరవేర్చాలని సిపిఎం రైతు కూలీ సంఘం తరపున ధర్నా నిర్వహించి బ్యాంకు మేనేజర్ , ఆర్ డి వో లకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తుళ్లూరు నాగేశ్వరరావు , బింగి రమేష్ , కొత్తపల్లి దామోదర్ రెడ్డి , గోపోజు రవి , కోడి లింగయ్య , తదితరులున్నారు.

# కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షం

**ప్రజా సమస్యల పరిష్కారమే**

**లక్ష్యంగా ప్రజా చైతన్య యాత్ర**

**దమ్మపేట రూరల్ ఆగస్టు 12 ప్రభాతవార్త :**

కమ్యూనిస్టు పార్టీ ఎవరి పక్షం కాదు, ప్రజాపక్షమని జిల్లా ప్రధాన కార్యదర్శి సాబిర్ పాషా అన్నారు. బుధవారం దమ్మపేట మండల కేంద్రానికి ప్రజా చైతన్య యాత్ర చేరుకుంది. యాత్రలో భాగంగా కామ్రేడ్ యార్లగడ్డ భాస్కర్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలకార్యదర్శి సుంకిపాక ధర్మ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ దేశంలో ప్రజా సమస్యలపై చైతన్యం కల్పించి మార్పు తీసుకువచ్చేందుకు కలిసికట్టుగా యాత్రలో అడుగులు వేయాలని పిలుపునిచ్చారు .ప్రజలను దోచుకునే పాలన మారాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద యువత, విద్యార్థులు చేపట్టిన ఉద్యమమే ప్రజా చైతన్యానికి



నిదర్శనమన్నారు. ప్రభుత్వాలు మారిన మండల కేంద్రంలోని సమస్యలు పరిష్కారం దొరకటం లేదన్నారు, మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేక విద్యార్థులు పక్క మండలం కు వెళ్లి చదువుకోవాలసిన పరిస్థితి ఉందన్నారు. ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన బస్టాండ్ నిరువోపయోగంగా ఉందన్నారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాబోయో ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించి గిరిజన ఆదివాసీ రైతులకు హక్కులు కల్పించాలని, పోడు రైతులపై అటవీశాఖ అధికారులు నమోదు చేస్తున్న కేసులను ఉపసంహరించి రక్షణ కల్పించాలన్నారు. జనం ఎజెండాను విస్మరించిన పాలకవర్గాలపై ప్రజల తరపున పోరాటం చేయడమే ఈ ప్రజా చైతన్య యాత్ర లక్ష్యమని తెలిపారు. యాత్రలో భాగస్వాముల వుతున్న ప్రజలకు విప్లవాభి వందనాలు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, ఎన్డీఏ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు ,నరాటి ప్రసాద్. సలిగంటి శ్రీనివాస్. కంచర్ల జమలయ్య సారెడ్డి పుల్లారెడ్డి ఉప్పుశెట్టి రాహుల్ ఫాయిమ్ మున్నా లక్ష్మి కుమారి, వేల్పుల మల్లికార్జున, మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ మణికంఠ, యార్లగడ్డ ఈశ్వరరావు, తంగెళ్ల శివ కృష్ణ, పాల్గొన్నారు.




## వ్యవసాయ కళాశాలలో హర్ గర్ తిరంగా కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాత వార్త**




అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వ్యవసాయ అధ్యాపకులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి, దేశ స్వాతంత్రం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం దేశ ప్రగతి సమైక్యత, సౌభాతృత్వం కాపాడతామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. పచ్చదనం, పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. అలాగే కళాశాల ఆవరణలోని ఉద్యానవనం, జిమ్ ప్రాంతాలను శుభ్రం చేస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు పాల్గొని విధిగా వారి బాధ్యతలు, పరిశుభ్రత అదేవిధంగా జాతీయ నాయకుల సేవలను గుర్తు చేసుకోవడం అదేవిధంగా తిరంగా ర్యాలీలో పాల్గొనాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులకు ఇతర అధ్యాపకులకు తెలియజేశారు ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్, సిబ్బంది హాజరై, వాలంటీర్లు పాల్గొన్నారు.

# భార్యపై కత్తితో దాడి చేసిన ఘటనలో భర్త అరెస్ట్

**దుమ్ముగూడెం,ఆగస్టు 12 ప్రభాతవార్త:**

భార్యపై తోట కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనలో భర్త తుర్రం శివాజీ అనే నిందితున్ని దుమ్ముగూడెం పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం దుమ్ముగూడెం మండలం బైరాగులపాడు గ్రామానికి చెందిన తుర్రం శివాజీకి అంజుపాక గ్రామానికి చెందిన మహేశ్వరితో సుమారు 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు. గతంలో భార్యపై అనుమానంతో ఇరువురి మధ్య తరచుగా గొడవలు జరిగేవి ఈ నేపథ్యంలో 2024 సంవత్సరంలో మహేశ్వరి శివాజీపై దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా ఇరువురు వేర్వేరుగా నివసిస్తున్నారు. మంగళవారం మహేశ్వరి బైరాగులపాడు గ్రామానికి డ్వాక్రా డబ్బుల చెల్లింపుల నిమిత్తం వచ్చిన విషయం శివాజీకి తెలిసి ఆమెను లక్ష్యంగా చేసుకుని ముందస్తుగా మాటు వేసి వ్యవసాయ పనులకు ఉపయోగించే కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో మహేశ్వరి కిందపడిపోగా, శివాజీ ఆమె రెండు కాళ్లపై కత్తితో గాయపరిచాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి శివాజీ వద్ద ఉన్న కత్తిని లాక్కొని గాయపడిన మహేశ్వరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు తుర్రం శివాజీని అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం బుధవారం దుమ్ముగూడెం ఎస్సై శ్యామ్ ప్రసాద్ నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరిచారు.

**-దుమ్ముగూడెం పోలీసుల విజ్ఞప్తి :**

ప్రజలు వ్యక్తిగత కక్షలు కుటుంబ వివాదాలు అనుమానాల కారణంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య విజ్ఞప్తి చేశారు

## గోదావరి ప్రతిభాపరీక్ష విజేతలకు బహుమతులు

**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త**



అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు రాజమహేంద్రవరానికి చెందిన ఎడ్యుకేషన్ స్పెషల్ పత్రిక సౌజన్యంతో ఏప్రిల్ నెలలో నిర్వహించిన తెలుగు గోదావరి ప్రతిభాపరీక్షలో స్థానిక విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ర్యాంకులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు, బహుమతులు, ధృవీకరణ పత్రాలు అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వాన్న పెంపొందించుటకు, వారిలో నైపుణ్యాలు పెంపొందించుటకు గాను ఈ ప్రతిభాపరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కాంప్లెక్సు సి.ఆర్.పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్‌సి సాధనకై ఉద్యమించిన ఉపాధ్యాయులు

**బూర్గంపహాడ్,ఆగస్టు 12 ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఇచ్చిన రాష్ట్రవ్యాపిత దశల వారి ఆందోళనలో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పలు విద్యాసంస్థల ఉపాధ్యాయులు తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. మూడు సంవత్సరాలుగా ఆలస్యమైన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు కరువు భత్యం వాయిదాలు మంజూరు చేయాలని, రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్స్ మంజూరు చేయాలని తదితర ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఆందోళనకారులు నినదించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య కి తమ డిమాండ్స్ తెలియజేస్తూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి బాలు ,ఎం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి టి రమేష్, విజయశ్రీ ,అరుణ, జేవీ రమణి, శంకర్, వేదవ్యాస్, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు బి ప్రసాదరావు, మండల కార్యదర్శి ఎం రవి, జి సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

**పాల్వంచ,ఆగస్టు 12,ప్రభాత వార్త:**

మండలంలోని పాండురంగాపురం తండా లో వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుసంధాన కార్యకర్త ఎస్. రోజా మాట్లాడుతూ హెచ్ఐవీ అనేది సాధారణ స్పర్శ ద్వారా వ్యాపించే అంటువ్యాధి కాదని తెలిపారు. ఇది కేవలం నాలుగు ప్రధాన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపిస్తుందని వివరించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిని చిన్నచూపు చూడడం, వివక్ష చూపడం సరికాదని, ప్రతి ఒక్కరూ వారిని గౌరవంగా చూడాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవీ రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ కు సంబంధించిన మరింత సమాచారం కోసం ఎయిడ్స్ సహాయవాణి - 1097ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుసంధాన కార్యకర్త ఎస్. రోజా, స్వచ్ఛంద సేవకురాలు ఏ. రుక్మా తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## పాల్వంచలో రెండు ట్రాక్టర్లు ఢీ

**ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలు**

**పాల్వంచ,ఆగస్టు 12,ప్రభాత వార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని రెజీనా స్కూల్ సమీపంలో బుధవారం రెండు ట్రాక్టర్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ట్రాక్టర్ల డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఒక ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రమాదానికి గురైన ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

## కమ్యూనిస్టు విప్లవ సూర్యుడు కామ్రేడ్ ఏచూరి...

**కొనిజర్ల మండలంలో ఘనంగా సీతారాం ఏచూరి 74వ జయంతోత్సవం..**

*కొణిజర్ల ఆగస్టు 12 ప్రభాత వార్త:*

కమ్యూనిస్టు విప్లవ భావజాలాన్ని దేశ విదేశాల్లో సైతం ప్రజలను చైతన్యం చేసి ప్రజా పోరాటాల ద్వారా ప్రభుత్వాల మెడలు మంచి అనేక చట్టాల రూపకల్పనలో తనదైన ముద్ర వేసిన కమ్యూనిస్టు విప్లవ సూర్యుడు ,అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని పలువురు కమ్యూనిస్టు నాయకులు కొనియాడి కీర్తించారు..అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి 74వ జయంతోత్సవాన్ని మండల కేంద్రంలోగల సంక్రాంతి భవన్లో సిపిఎం శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏచూరి జయంతిని ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ, సీతారాం ఏచూరి తన విద్యాభ్యాసం నుంచే స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)లో పనిచేస్తూ అఖిల భారత కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించిన కాలం నుంచే విద్యార్థి, యువజనుల సమస్యల పరిష్కారం కోసం సమశీలమైన ప్రజా పోరాటాలు , రచనల ద్వారా కమ్యూనిస్టు విప్లవ భావజాలాన్ని దేశ విదేశాలను ప్రజలను సమయత్వం చేసి అనేక ప్రజా పోరాటాలకు నాంది పలికి, ప్రభుత్వాల మెడలు పంచేలా చేసి అనేక చట్టాల రూపకల్పనలో. ప్రముఖ పాత్ర పోషించిన విప్లవ సూర్యుడు అని ఆయన సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎదిగి, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ భారతదేశ వామపక్ష ఉద్యమానికి ఎంతో తోడ్పాటు అందించారని అన్నారు. రాజ్యసభ సభ్యునిగా పనిచేసిన కాలంలో అనేక కీలక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.అంతేకాకుండా భారతదేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఏకం చేసి ఇండియా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో నయా ఫాసిస్టు విధానాలకు, సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను ఐక్యం చేసి పోరాటాలను సమర్థవంతంగా కొనసాగించారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, తాత వెంకయ్య, యాస వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బీట్ ఆఫీసర్ బానోత్ నవీన్ కు నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే నేతలు

**బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ**

*కారేపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త*

సింగరేణి మండల ప్రజా పరిషత్ మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ కుమారుడు బానోతు నవీన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో వేటగాళ్ల ఉచ్చులో కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన బీట్ ఆఫీసర్ మృతదేహానికి వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం నకిరేపేట సమీపంలో మంగళవారం రాత్రి సమయంలో అడవి జంతువుల కోసం వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చు తగిలి విధులు నిర్వహిస్తున్న బీట్ ఆఫీసర్ భానోత్ నవీన్ చనిపోయారు. మండల పరిధిలోని వెంక టి య తండా గ్రామానికి బీట్ ఆఫీసర్ మృతదేహాన్ని తీసుకురాగా బుధవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయంపై పూలదండ వేసి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదారుస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు నివాళులర్పించిన వారిలో గుడిపూడి తిరుమలరావు అడ్డగోడ ఐలయ్య బానోత్ రామ్మూర్తి నాయక్ దుగ్గినేని శ్రీనివాసరావు ధారావత్ భీముడు, పెద్ద బోయిన ఉమశంకర్, మాలోత్ శకుంతల కిషోర్, నర్సింగ్ శ్రీనివాసరావు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ సర్పంచులు బానోత్ హీరాలాల్ మేదరి వీర ప్రతాప్ టోనీ, ధారావత్ హేమలత వీసాల వెంకటేశ్వర్లు విజయకుమారి,రాంచందర్ భావసింగ్, గాంధీ, లాలు, సూర్యకుమార్ సట్టు వీరభద్రం, శ్రీనివాస్, చంద్రం, పాల్గొన్నారు



## నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

*వైరా టౌన్ ఆగస్టు 12 (ప్రభాత వార్త)*

వైరా నియోజకవర్గ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ. వైరా నియోజకవర్గంలో డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం కల్పిస్తున్నట్లు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో వైరా కేంద్రంగా భారీ స్థాయిలో జాబ్ మేళా నిర్వహించి, అనేక మంది నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయం తెలిసిందే. అదే స్ఫూర్తితో ప్రస్తుతం వైరా నియోజకవర్గ పరిధిలో డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకుల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేకంగా స్పందించారు. ప్రైవేట్ రంగ సంస్థలు, ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థలు, వివిధ కంపెనీల యాజమాన్యాలతో చర్చించి, ఆయా సంస్థల హెచ్ఆర్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టారు.(అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభం)వైరా నియోజకవర్గంలోని డిగ్రీ పాసైన నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో పాటు రెస్యూమ్ తీసుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ: 12082026 నుంచి 16082026 వరకు.స్థలం:ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, వైరాఅర్హత కలిగిన యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య, వైరా మండల కాంగ్రెస్ నాయకులు మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ పొట్లపల్లి శ్రీనివాసరావు, నార్వనేని అశోక్, పెద్దప్రోలు లక్ష్మయ్య, సర్పంచులు మన్నెం హనుమంతరావు, గద్దల నరసింహారావు, జెర్రిపోతల వినోద్ కుమార్, తడికమళ్ళ నాగార్జున, బానోత్ బాలాజీ, గూడూరు రామశేషారెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా దర్జీ చెన్నారావు..

*కొణిజర్ల ఆగస్టు 12 ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దర్జీ చెన్నారావును ఏఐసీసీ నియమించింది.మాకొండూరు ఎంఎల్ఏ,రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలమేరకు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతం చేతుల మీదగా నియామక పత్రాన్ని స్టేట్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా దర్జీ చెన్నారావు అందుకున్నారు.ఇట్టి నియామకానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వడ్డే నారాయణ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.






## కామేపల్లి లో ఘనంగా సిపిఎం మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి

**ఏచూరి గొప్ప మహానేత మహానేత**

**ప్రజా పోరాటాలు మరువలేనివి**

**జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ,బాదావత్ శ్రీను**

*కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

కామేపల్లి లో సిపిఎం మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి



74వ,జయంతిని బుధవా రం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ ,వైరా డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను లు మాట్లాడుతూ సీతారా మ ఏచూరి గొప్ప మహా నేత అని అన్నారు.దేశంలో కార్మికులు,కర్షకుల హక్కు సాధన కోసం అనేక పోరాటాలు చేశారన్నారు.ఆయన చిరస్థాయిలో ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో లావుడియా బావుసింగ్, రామ,విజయ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**భూములు రైతులకు పరిహారం ఇవ్వాలి**

**లింకు కెనాల్ ద్వారా చెరువులను నింపాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘరాష్ట్ర అధ్యక్షులు భాగం**

*కారేపల్లి: ఆగస్టు 12 ప్రభాతవార్త*

సీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు రైతులకు పరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు అన్నారు. ప్రజా పోరు యాత్ర బుధవారం చీమలపాడు గ్రామానికి చేరుకున్న సందర్భంగా సిపిఐ బృందం సీతారామ ప్రాజెక్టు ముంపుకు గురవుతున్న భూములను పరిశీలించి అక్కడ జరుగుతున్న కాలవ పనులు పరిశీలించారు ఈ సందర్భంగా భాగం హేమంతరావుసీతారామ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న గిరిజనేతర రైతులకు పరిహారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 50 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పరిహారం మంజూరు చేయాలని రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూములు నమ్ముకొని గిరిజనేతర రైతులు జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వ వైఖరి వల్ల అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా పరిహారం మంజూరు చేయాలని ఆయన కోరారు లింకు కెనాల్ ఏర్పాటు ద్వారా స్థానిక చెరువులు నింపి స్థానిక రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు త్యాగాలు చేసిన రైతుల్ని గుర్తించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం అంది అన్నారు నిర్వాసితులకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు కాలవను సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర బాబు జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ పోట్ల కళావతి సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ బత్తినేని నీరజ రైతు సంఘం నాయకులు మెడికంటి వెంకటరెడ్డి పా టీ అనంతరామయ్య ఉన్నారు



# అధికారులు అలసత్వం వీడేదెప్పుడో..!?

**కంకరమిల్లు ఫైల్ మాయం చేసారా..?**
**తహసీల్దార్ కార్యాలయంలో అనవాళ్లుకూడా లేని వైనం..**
**అధికారుల తీరుతో అవాక్కైతున్న మండలవాసులు..**
**కోట్ల రూపాయల ప్రభుత్వ గుట్ట బహిరంగంగా ధ్వంసం అవుతుంటే అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు..**
**ముడుపుల మూటలే ఫైల్ లేకుండా చేసినట్లా..?**
**కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

**కూసుమంచి, ఆగష్టు 12 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలో రెవెన్యూ అధికారుల తీరు మండల ప్రజలను ఆలోచనలో




పడేసింది. కూసుమంచి మండలం జుజ్జులరావుపేట సర్వే నంబర్ 219 ప్రభుత్వభూమి 70.30గుంటలు. అందులో గుర్వాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించబడుతున్న కిరణ్ స్టోన్ క్రషర్ కంపెనీకి కొంత గుట్ట భాగాన్ని లీజుకు కేటాయించారు. మండలతహసీల్దార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, గ్రామస్థాయిలో ప్రభుత్వ భూములు కాపాడాల్సిన జీపీవోల వద్ద కనీసం ఆ కంపెనీకి ఎంతభూమి కట్టబెట్టారో రికార్డ్ లేకపోవడం వెనుక మతలబు ఏంటో..? ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన ప్రభుత్వ అధికారుల బాధ్యత ఎంతో..? తేటతెల్లం అవుతుంది.

**అంతా మైనింగ్ అధికారుల వద్దే..?**

మండలంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత స్థానిక తహసీల్దార్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, జీపీవోలదే. వీరి పరిధిలోని ఏ సర్వేనంబర్లోని ప్రభుత్వ భూమి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు కేటాయించాలన్నా ముందుగా నివేదిక తయారు చేయాల్సిన విధి ఈ అధికారులదే. కోట్ల రూపాయల విలువ చేసే సహజ సంపద నిర్వాహంగా కొల్లగొట్టబడుతుంటే స్థానిక అధికారుల వద్ద అందుకు సంబంధించిన రికార్డులు తహసీల్దార్ కార్యాలయంలో లేకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో..? అధికారులే సమాధానం చెప్పాలి. ఇదే విషయంపై ఓ సామాజిక కార్యకర్త సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేయడంతో విషయం బయటికి పొక్కింది. 219 సర్వేనంబర్ కు సంబంధించి ఏ సమాచారం తమ వద్ద లేదని, మైనింగ్ అధికారుల వద్ద ఉందని రెవెన్యూ అధికారులు చెప్పడంతో మండలవ్యాప్తంగా చర్చ ఊపందుకుంది.

**కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి..**

మండలంలోని 219 సర్వేనంబర్లో ప్రభుత్వ భూమి కంకరమిల్లు (కిరణ్ స్టోన్ క్రషర్) కు ఎంత కేటాయించారు...? ప్రస్తుతం ఎంత తవ్వకాలు జరిగింది, కేటాయింపుకంటే అదనంగా తవ్వకాలు జరిగితే సంబంధిత అధికారులు ఎందుకు ఉదాసీనవైఖరి అవలంబించారో..? సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులైన ప్రభుత్వాధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మండలప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# జలసిరి పనులు శర వేగంగా పూర్తి చేయాలి

**ప్రతీ ఇంటా ఇంకుడు గుంత ఉండాల్సిందే**
**జిల్లా పంచాయతీ అధికారి డి.వినోద్ కుమార్ వెల్లడి**

**నేలకొండపల్లి, ఆగస్టు 12 (ప్రభాతవార్త):**

జలసిరి పనులు శర వేగంగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి డి.వినోద్ కుమార్ వెల్లడించారు. ప్రతి ఇంటా ఇంకుడు గుంత ఉండాల్సిందేనని ఆయన చెప్పారు. గ్రామాలలో నీటిని ఒడిసిపట్టాలని, చుక్క నీటిని వృధా చేసిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బుధవారం ఆజయ్ తండా, చెరువుమాధారం గ్రామ పంచాయతీలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. పలు ఇళ్లలో ఇంకుడు గుంతలను, డ్రైయినేజీ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి డి.వినోద్ కుమార్



మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో నీటిని పొదుపు గా వాడుకోవాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీలలో నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు. మంచినీటి పైపులకు ట్యాప్ లేకుండా నీటిని వృధాగా వదులుతున్నారని వలుచోట్ల ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు. వెంటనే ఆయా గ్రామ పంచాయతీలలో నీటి రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నీటి కుంటలకు రైతుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన చెప్పారు. కమ్యూనిటీ ఇంకుడు గుంతలను గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జలసిరి పథకంలో గుర్తించిన పనులను సకాలంలో శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పంచాయతీలో షెడ్యూల్ ప్రకారం ఫాగింగ్ చేయించాలన్నారు. డ్రైడే, ఫ్రైడే కార్యక్రమాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాను ఆకస్మికంగా తనిఖీలు చేయించి, నిర్లక్ష్యం చేసిన వారి పై చర్యలు తీసుకునేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ప్రతి పంచాయతీలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సూచించారు. ఇంకుడు, పంట కుంటల పై అవగాహన కల్పించాలన్నారు. యూజర్ ఐడీ, పాస్వర్డ్ ఎవరికి సంబంధించిన వారివి వారే దగ్గరగా చాలా గోప్యంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆజయ్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ తేజావత్ శివాజీ, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**కూసుమంచి, ఆగష్టు 12 (ప్రభాతవార్త ) :**

కూసుమంచి తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకై దశల వారి ఉద్యమంలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ గతంలో అనేక దఫాలుగా ఉద్యోగ,ఉపాధ్యాయులతో ప్రభుత్వంలోని పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి అనేక రకాల హామీ ఇస్తూ పెండింగ్ డీఏలు, పిఆర్సి సాధన,సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డు మంజూరు తదితర అనేక సమస్యలపై హామీలిచ్చి నేటి వరకు అమలు చేయకపోవడం వలన ఉపాధ్యాయ,ఉద్యోగ వర్గాల్లో తీవ్ర నిరాశ,అసంతృప్తి కలిగి ఉందన్నారు.ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఐక్య ఉద్యమాలుగా ఏర్పడి సమస్యల సాధన కోసం కృషి చేయాలని కోరారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి మెమోరాండం అందజేశారు.మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు జర్పుల భద్రు నాయక్,మండవ



నర్సయ్య, యాకయ్య, శ్రీనివాస్, చావా స్వరూప, బెల్లంకొండ నరసింహారావు, దేవ్ సింగ్, భాస్కర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**నేలకొండపల్లి, ఆగష్టు 12 (ప్రభాతవార్త):**




దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలువు మేరకు బిజెపి పార్టీ హర్ ఘర్ తిరంగా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి నందు విద్యార్థులు, యువకులు, ప్రజలు, నాయకులు దేశభక్తి నినాదాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలను చేత బట్టి వారు నినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. భారత్ మాతాకీ జై, వందే మాతరం అంటూ వారు చేసిన నినాదాలతో గ్రామ వీధులు మారు మ్రోగాయి. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, వరంగల్ జిల్లా ప్రభారీ కొండపల్లి శ్రీధర్ రెడ్డి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని చెప్పారు. ప్రతి భారతీయుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇది ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన చెప్పారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను సాధించాలని ఆయన చెప్పారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు షేక్. షరీఫుద్దీన్, బిజెపి పార్టీ హర్ ఘర్ తిరంగా ర్యాలీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ అనంత ఉపేందర్ గౌడ్, మండల తిరంగా ర్యాలీ కన్వీనర్ సూరేపల్లి జ్ఞానరత్నం, బిజెపి జిల్లా, మండల నాయకులు మన్నె కృష్ణారావు, మల్లెబోయిన గోవిందరావు, అజయ్, సురేష్, సాగర్, హనుమంతు, బాజా రామకృష్ణ,, పురాణం దివాకర్, అనిల్ , హర్ష, గణేష్ , వివిధ పాఠశాల విద్యార్థులు, యువకులు, ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు**
**కొండపల్లి శ్రీధర్ రెడ్డి వెల్లడి**

**నేలకొండపల్లి, ఆగస్టు 12 (ప్రభాతవార్త):**విశ్వకర్మ యోజన పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. ఈ పథకం లబ్ధిదారుల స్వయం ఉపాధికి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద వాషింగ్ మెషీన్ లబ్ధిగా పొందిన కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన తంగెళ్ల ఆశాలు, రమణ కుటుంబాన్ని బుధవారం ఆయన కలిసి అభినందించారు. ఈ పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన చేతివృత్తుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి గౌరవ ప్రదమైన జీవనాన్ని అందించాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వకర్మ యోజనను తీసుకొచ్చారని చెప్పారు.చేతి వృత్తుల పై ఆధారపడి జీవించే కుటుంబాలకు అవసరమైన పనిముట్లు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణతో పాటు ఆర్థిక సహకారం అందించడం ద్వారా వారి వృత్తికి మరింత ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్,బిజెపి జిల్లా, మండల నాయకులు అనంత ఉపేందర్ గౌడ్, మన్నె కృష్ణారావు, సూరేపల్లి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ, పురాణం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియలో తదుపరి దశకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్..**

**ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా.. అక్టోబర్ 19న తుది జాబితా**

**నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత ధృవపత్రాలను సమర్పించాలి**

**ఎస్ఐఆర్‌పై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం ఏర్పాటు**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఖమ్మం జిల్లాలో తొలి దశను విజయవంతంగా పూర్తి చేశామని, ఎస్ఐఆర్ ప్రక్రియలో సహకరించిన ప్రజలు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎస్.ఐ.ఆర్. తదుపరి దశకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై మీడియాతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, అనామలీస్, ఫారాలు తిరిగి సమర్పించని ఓటర్ల వివరాలు, తదుపరి చేపట్టాల్సిన ప్రక్రియ, క్లెయిమ్స్, అభ్యంతరాలు, అవసరమైన ధృవపత్రాల సమర్పణ, తదితర అంశాలను కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను రెండు పర్యాయాలు పొడిగించిందని తెలిపారు. ప్రస్తుతం తొలి దశ ప్రక్రియ పూర్తయిందని, తదుపరి దశకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని చెప్పారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తామని, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అక్టోబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు.

**10 లక్షల 85 వేల 927 ఎన్యూమరేషన్ ఫారాలు డిజిటలైజేషన్..**



ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 ఎన్యూమరేషన్ ఫారాలు (87.31 శాతం) మేర డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. సేకరించిన ఫారాల్లో 43,131 మంది మ్యాపింగ్ చేయబడలేదని, వీరికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధృవపత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా తగిన ధృవపత్రాన్ని సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన ధృవపత్రాలు అందుబాటులో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, వారికి అవసరమైన ధృవ పత్రాలను వీలైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఎస్.ఐ.ఆర్. డేటాలో 1,32,736 అనామలీస్ గుర్తింపు..**

జిల్లాలో 1,32,736 అనామలీస్ గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇది మొత్తం ఫారాల్లో 10.67 శాతం అని చెప్పారు. పేర్ల స్పెల్లింగ్‌లో తేడాలు, తల్లిదండ్రులు-పిల్లల మధ్య వయస్సు వ్యత్యాసం 15 సంవత్సరాల కంటే తక్కువగా ఉండటం తదితర కారణాలతో అనామలీస్ గుర్తించినట్లు తెలిపారు. వీటిని కేవలం డేటాలోని లోపాలుగా పరిగణించకుండా, క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించిన అనంతరం అవసరమైన సవరణలు చేపడతామనితెలిపారు.

**1,57,854 మంది ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదు**

జిల్లాలో 1,57,854 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సమర్పించలేదని కలెక్టర్ తెలిపారు. వీరిపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించామని చెప్పారు. క్షేత్రస్థాయి విచారణలో 33,380 మంది మరణించిన ఓటర్లు, 11,004 మంది డబుల్ ఓటర్లు, సుమారు 1,01,000 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు.మరో సుమారు 11 వేల మంది వివిధ కారణాల వల్ల ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించలేకపోయారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, ముసాయిదా ఓటరు జాబితా రూపకల్పన లో తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు.

**ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం**

ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు మరో అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇతర ప్రాంతంలో తనకు ఓటు హక్కు లేదని ప్రకటిస్తూ అవసరమైన డిక్లరేషన్‌తో పాటు సంబంధిత వివరాలు, ధృవపత్రాలను సమర్పించవచ్చని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.అదేవిధంగా కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే అర్హులైన పౌరులు ఫారం6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పుట్టిన తేదీకి అనుగుణంగా ఎన్నికల సంఘం సూచించిన ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.

**నోటీసులు అందుకున్న వారు ఆధారాలను సమర్పించాలి**

ఎన్యూమరేషన్ ఫారంలో ఓటరు గత ఎస్ఐఆర్ ఓటరు జాబితా వివరాలు అందుబాటులో లేకపోవడం లేదా డేటాబేస్‌లో ఉన్న వివరాలతో సరిపోలక పోవడం వంటి సందర్భాల్లో సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ నోటీసులు జారీ చేస్తారని కలెక్టర్ తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశాన్ని నిర్ధారించే ఆధారాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఈఆర్ఓ సంబంధిత ఆధారాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

**జనన తేదీ ఆధారంగా ధృవపత్రాల సమర్పణ**

భారతదేశంలో 1987జులై 1కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు నిర్ధారించే ధృవ పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సమర్పించాల్సి ఉంటుందని, ..1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులలో ఎవరిదైనా ఒకరి ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం సూచించిన 11 రకాల ధృవ పత్రాలలో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒకదాన్ని సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.

**క్లెయిమ్స్, అభ్యంతరాలపై విచారణ అనంతరం నిర్ణయం**

ఎన్యూమరేషన్ వివరాలపై వచ్చే క్లెయిమ్స్, అభ్యంతరాలను ఈఆర్ఓలు నోటీసులు జారీ చేసి, సంబంధిత ఆధారాలను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈఆర్ఓలు తీసుకున్న నిర్ణయంపై నిబంధనల ప్రకారం అక్టోబర్ 15 వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజలు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా సహకరించాలి..ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా వాస్తవ సమాచారాన్ని విస్తృతంగా చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, మరణించిన, శాశ్వతంగా తరలివెళ్లిన, డబుల్ నమోదైన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించేలా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం పాత్రికేయులు ఎస్ఐఆర్ ప్రక్రియ, ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్, అనామలీస్, ఓటర్ల వివరాల పరిశీలన, ధృవపత్రాల సమర్పణ, క్లెయిమ్స్, అభ్యంతరాలు, తదితర అంశాలపై అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమాధానాలు ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**-వెలుగుమట్ల లబ్ధిదారులకు సకాలంలో ఆర్థిక సహాయం.. వేగంగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు**

**-నిర్దిష్ట గడువులోగా పనులు జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి-వెలుగుమట్లలో**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం అర్బన్, ఆగష్టు 12(ప్రభాతవార్త):**

ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ పి.



శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఇండ్లు ఇండ్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా పునాదుల నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచంద్ర, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

నేరాల పరిశోధన, నిందితుల గుర్తింపును వేగవంతం చేయడానికి క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్స్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా చేరుకున్న పోలీస్ కమిషనర్ బాధిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. సిసిటిఎన్ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్స్ లో వస్తున్న అధునాతన పద్ధతులను అందిపుచ్చుకోవాలాని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, సాంకేతికతను మెరుగుపరచడంలో ఈ వ్యవస్థ అత్యంత కీలకమని స్పష్టం చేశారు.జిల్లాలో వివిధ రకాల నేరాలకు పాల్పడుతున్న వారిని కనిపెట్టేందుకు ఈ ప్రాజెక్టులో నూతన పద్ధతులు ప్రవేశపెడుతున్నారని,వాటిపై పరిణితి సాధించాలని సూచించారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టును సమర్థవంతంగా ఉపయోగించాలని తద్వారా క్రింది స్థాయి సిబ్బంది మరింత మెరుగ్గా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టులో భాగంగా ఈసమన్స్, ఈసాక్ష్యా వంటి వాటిని విస్తృతంగా ఉపయోగించాలని వివరించారు. రౌడీషీటర్లను కౌన్సిలింగ్ చేయాలని, అదే విదంగా నిఘా పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

# కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి.

**నరేంద్ర మోడీ విధానాలతో అప్పుల ఊబిలోకి దేశం.**

**యువతను విస్మరిస్తే పతనం తప్పదు.**

**కాంగ్రెస్ పై ఆశలు సన్నగిల్లుతున్నాయి.**

**ప్రజా చైతన్య యాత్రలో భాగం హేమంతరావుకు గ్రామ గ్రామాన ఘన స్వాగతం.**

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు.**

*ఏన్కూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలని సీపీఐ జాతీయ సభ్యులు భాగం హేమంతరావు స్పష్టం చేశారు.బీజేపీ ప్ర భుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా..రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు..అమలు చేయాలని కోరుతూ సీపీఐ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా..ఏనుకూరు మండలంలో కొనసాగింది.మండల పరిధిలోని మూల పోచారం గ్రామ ములోకి యాత్ర ప్రవేశించగానే సాంప్రదాయ దుస్తులు ధరించిన గిరిజన మహిళలు ప్రజా చైతన్య యాత్రకు..ఘన స్వాగతం పలికారు.ప్రజా చైతన్య యాత్రకు నేతృత్వం వహిస్తున్న వారికి పూల మాలలు వేసి ఘన స్వాగతం పలి కారు.ప్రజా చైతన్య యాత్ర మూలపోచారం..రామ్ నగర్ తండా. .తిమ్మారావుపేట..బురద రాఘవపురం..తూత క్క లింగన్నపేట. .ఏనుకూరు..జన్నారం..నూకలంపాడు..గ్రామాలలో సాగింది.ఈ సందర్భంగా జరిగిన వివిధ సభ లలో భాగం హేమంత రావు మాట్లాడుతూ..నరేంద్ర మోడీ విధానాలతో.. దేశం రోజు రోజుకు అప్పుల ఊబిలో కూ రుకు పోతుందని..దశాబ్ద కాలములో రూ.55 లక్షల కోట్ల నుంచి..రూ.205 లక్షల కోట్లకు అప్పు పెరిగిపోయిందని ఆయన ఆరోపించారు.మోడీ విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే కాక..దేశం విచ్చినానికి కారణమవు తున్నాయని అన్నారు.దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని..దశాబ్ద కాలంగా ప్రభుత్వ సంస్థల్లో నియామకాలు జ రగలేదని ఆయన తెలిపారు.ఉత్పాదక రంగంతో పాటు వ్యవసాయ రంగం కూడా సంక్షోభంలో కూరుకుపోయింద ని..రైతులు కూలీలుగా మారుతున్నారని..పంట భూములపై కార్పొరేట్ కన్ను పడిందని ఆయన అన్నారు.దేశానికి వెన్నుముకగా నిలిచిన నవరత్నాలు అనదగిన జాతీయ సంస్థలను ప్రైవేటుకు ధారా దత్తం చేశారని..రైల్వేలు..ఓడ రేవులు..విమానయానం..అదానీకి అప్పగించిన నరేంద్ర మోడీ కార్పొరేట్లను తప్ప..ప్రజల గురించి పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు.యువతను మోడీ పట్టించుకోవడంలేదని..విధి రాత అంటూ నిరుద్యోగం ఆర్థిక సంక్షోభం నుంచి తనను తాను తప్పించుకునే యత్నంలో ఉన్నారని..యువతను విస్మరిస్తే పతనం తప్పదని ఆయన హెచ్చ రించారు.ఆదాయ రంగాలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి..దేశాన్ని ప్రైవేట్ పరం చేసే పనిలో నరేంద్ర మోడీ ప్రభు త్వం నిమగ్నమైందని ఆయన తెలిపారు.ఇప్పటికే జంతర్ మంతర్ ఆందోళన తర్వాత మోడీ దిగిరాక తప్పలేదని.. ఇక ముందు ముందు మోడీ ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.అవినీతిలో మో డీ సర్కారు కూరుకుపోయిందని..ఆఖరికి అయోధ్య రామాలయం నిధులకు ఎసరు పెట్టారని ఆయన ఆరోపించా రు.రాష్ట్రంలో కాంగ్రెస్ పై ఆశలు సన్న గిల్లుతున్నాయని..ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పాలన సాగడం లేదని ఆయన అన్నారు.రోజుకో వివాదంతో ప్రజా విశ్వాసాన్ని కోల్పోతుందని ఆయన తెలిపారు.హామీల అమలు విషయంలో ఇటీవల ప్రభుత్వ పెద్దలు ఎవరు మాట్లాడడం లేదని..రుణమాఫీ విషయంలో రైతులను వం చించారని ఆయన అన్నారు.మహిళలు..యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన తెలిపారు.ప్రజల ను చైతన్యవంతం చేసేందుకు ప్రజా చైతన్య యాత్రలను నిర్వహిస్తున్నామని..పాలక వర్గాలు స్పందించకపోతే పో రాట కార్యాచరణను రూపొందించుకొని ప్రజలను సమీకరించి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ఆయన హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు వల్ల..సామాన్య ప్రజలు..కార్మికులు..రైతులు..పేదలు ఎదుర్కొంటున్న స మస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే ఈ ప్రజా చైతన్య యాత్ర ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు.ప్రజా సమస్య లపై ప్రజలను చైతన్యపరిచి..కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.సీపీఐ నిర్వహిస్తున్న ప్రజా చై తన్య యాత్ర ముగింపు సభ ఖమ్మంలో జరుగుతుందని 13వ తేదీన జ రిగే ముగింపు సభకు సీపీఐ రాష్ట్ర కార్య ద ర్శి..కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరా వు హాజరవుతారని ఆయన తెలిపారు.ఈ ప్రజా చైతన్య యాత్రలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేం దర్ రెడ్డి,నియోజకవర్గ కార్యదర్శి యర్ర బా బు,రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు,పోటు కళావతి,మం డల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్,యాంగల ఆనందరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బత్తి నేని నీరజ,గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బానోతు రాంబాబు,ఏఐ వైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్,మం డల నాయకులు అమరనేని వీరభద్రం,తెప్పల సత్యం,మాదినేని వెంక న్న,పొన్నం రాంబాబు సొలం రాజు,లఘుప తి,భీమేష్,అరుణ్, సైదా,బోగినబోయిన నాగేశ్వరావు, సీపీఐ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు, పాల్గొ న్నారు.



# గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్.నాగేశ్వరరావు డిమాండ్.**

*ఏన్కూరు,ఆగస్టు 12, ప్రభాతవార్త :*

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు..మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పోస్ట్ కార్డు క్యాంపెయిన్ లో భాగంగా..సీఎంకు సమస్యలపై సంతకాల సేకరణ చేసి పోస్ట్ చేశారు.ఈ సందర్భంగా టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగే శ్వరరావు మాట్లాడుతూ..1970 దశకంలో గిరిజన సంక్షేమ శాఖ యాజమాన్యంలో ప్రారంభమైన పాఠశాలలు..మా రుమూల ఏజెన్సీ..గిరిజన గ్రామాల్లో ఎందరో గిరిజన విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి ఉన్నతికి కారణ మైన పాఠశాలలు..నేడు తీవ్ర నిరక్ష్యాన్లికి గురవుతున్నాయని ఆయన అన్నారు.అందులో పని చేస్తున్న ఉపాధ్యా యులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆయన అన్నారు.సమస్యలను పలుమార్లు అధికారుల దృ ష్టికి తీసుకువచ్చినా పరిష్కారానికి నోచుకోలేదని ఆయన అన్నారు.రెసిడెన్షియల్..గురుకులాలపై చూపుతున్న శ్ర ద్ధ..పెడుతున్న ఖర్చులో కనీసం కొంచెమైనా గిరిజన సంక్షేమ పాఠశాలలపై పెడితే మెరుగైన ఫలితాలు సాధించ వ చ్చని ఆయన అన్నారు. ప్రభుత్వ,జిల్లా పరిషత్ పాఠశాలల్లో వేలాది పండిట్స్..పీఈటీ పోస్టులు అప్ గ్రేడ్ చేసి పదో న్నతి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం..గిరిజన సంక్షేమ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 350 నుండి 400మంది పం డిట్స్..పీఈటీ పోస్టులను నేటికీ అప్ గ్రేడ్ చేయకుండా నిరక్ష ్యం చేస్తూ గిరిజన ఉపాధ్యాయులపై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నదని ఆయన మండిపడ్డారు.ఇప్పటికైనా పండిట్స్..పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని ఆయన అన్నారు.కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించి 13 సంవత్సరాలు పూర్తి అయి నా నేటికీ ఒక్క పోస్టు మంజూరు చేయకుండా తాత్కాలిక ఉపాధ్యాయులతో నడిపించడం దారుణమని ఆయన అన్నారు.వెంటనే కన్వర్టెడ్ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మి గిలిన హాస్టల్స్ ను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని ఆయన అన్నారు.గిరిజన సంక్షేమ పాఠశాలలకు పర్య వేక్షణ అధికారులు ట్రైబల్ ఎంఈఓ..ట్రైబల్ డిప్యూటీ డిఇఓ..పిఎంఓ..ఏసిఎంఓ పోస్టులను మంజూరు చేయాల ని..జేఎల్ గా పదోన్నతి కల్పించాలని..గిరిజన ప్రాథమిక..ఉన్నత పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు మంజూరు చేయా లని..ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్ ఫ్యాకల్టీ..ఏఎన్ఎం లను మరియు స్కావెంజర్ పోస్టులను నియమించా లని ఆయన అన్నారు.ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీ.ఆర్.టీ లకు బేసిక్ పే ఇవ్వాలని.. వారి సర్వీసును క్రమ బద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు.సీఎంగా మీరు పై సమస్యలపై జోక్యం చేసుకొని గిరిజన సంక్షేమ రంగం లోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తారనే నమ్మకంతో ఈ లేఖ ద్వారా మా సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నామని..వెంటనే స్పందించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జి.నాగరాజు,సీనియర్ ఉపాధ్యాయులు బి.శోభన్,బి .రవి,వి.రమేష్,పి. శ్రీనివాస్, కే.శ్యామల,బి.రవి(హిందీ) బి.సక్రాం,జె. నాగేశ్వరరావు,నాగమణి,డి.ఉషశ్రీ,నలిని,కపూర్య తదితరులు పా ల్గొన్నారు.



# అశ్రునయనాలతో బీట్ ఆఫీసర్ నవీన్ కు కన్నీటి వీడ్కోలు

**అధికారుల లాంచనాలతో అంత్యక్రియలు**

**దుఃఖసాగరంలో వెంకటయ్య తండా గ్రామం**

*కారేపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త*

బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో వేటగాళ్ల అమర్చిన విద్యుత్ వైర్ల కారణంగా షాక్ గురై మృతి చెందిన భానోత్ నవీన్(34 పార్థివదేహానికి అధికార లాంఛనాలతో బుధవారం వెంకటయ్య తండా గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ తో పాటు డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ లు నవీన్ భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ కుటుంబ సభ్యులను పరామ ర్శించారు . మృతి చెందిన నవీన్ కు భార్య ప్రమీలతోపాటు నాలుగు సంవత్సరాలకు రెండు సంవత్సరాల బాబు ఉన్నారు.



చిరు ప్రాయంలోనే ఎంతో పేరు సంపాదించుకొని ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన నవీన్ మృతి చెందిన వార్త తెలుసుకున్న అటవీ శాఖ సిబ్బంది గ్రామస్తులు వందలాదిమంది భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబం రోధిస్తున్న తీరు హృదయాలను కలచివేసింది. మోశారు.భద్రాద్రి కొత్తగూడెంజిల్లాబూర్గంపాడు మండలం చెరువుసింగారం బీట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న నవీన్ గుర్తుతెలియని వేటగాళ్ల అమర్చిన విద్యుత్ తీగలు తగలడంతో మృతిచెందిన విషయంతెలిసిందే.మృతదేహాన్ని స్వగ్రామమైన వెంకట్యతండాకు తరలించగా, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, కారేపల్లి రేంజ్ పరిధిలోని అటవీశాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ నవీన్ తండ్రి దేవుల నాయక్ తన చిన్ననాటి మిత్రుడని,వారి కుటుంబంతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు.2019లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్గా ఉద్యోగం సాధించారని నవీన్ చిన్నప్పటి నుంచి పట్టుదల కలిగిన వ్యక్తి అని తెలిపారు.నవీన్ అంత్యక్రియలనుఅధికారిక లాంఛనాలతో నిర్వహించేలా ఉన్నతాధికారులతో మంత్రి కొండా సురేఖతో ఫోన్లో మాట్లాడినట్లు చెప్పారు.కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దృష్టికి విషయం తీసుకెళ్లి ప్రభుత్వ పథకాలు, అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నుండి నవీన్ మృతదేహం కారేపల్లి కి చేరుకోగానే కారేపల్లి ప్రధాన వీధుల్లో అటవీశాఖ సిబ్బంది మోటార్ సైకిల్ ర్యాలీత వెంకటయ్య తండా గ్రామం వరకు చేరుకున్నారు. సాయంకాలం జరిగిన అంతిమయాత్రలో వందలాది మంది ప్రజలు అశ్రునయనాలతో తుది వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమాశంకర్, గుడిపుడి తిరుమలరావు, గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, ఈసాల నాగేశ్వరరావు, వాంకుడోత్ గోపాల్, సర్పంచ్ లు భూక్య రంజిత్, బానోత్ హీరాలాల్, మేదరి వీర్రప్రతాప్, పొడుగు పెంటయ్య, ఈసాల వెంకటేశ్వర్లు, కత్తి భద్రయ్య, దారావత్ మంగీలాల్, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, అడపా పుల్లారావు, లాకావత్ లక్ష్మన్, వాంకుడోత్ జగన్, సీపీఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర ఉన్నారు.

# వెంకన్న మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు.

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు.**

*ఏన్కూరు,ఆగస్టు 12, ప్రభాతవార్త :*

అక్కి వెంకన్న మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నా రు.మండల పరిధిలోని రాజలింగాల గ్రామానికి చెందిన అక్కి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందారు.వెంకన్న మృ తి వార్త తెలుసుకున్న భాగం హేమంతరావు పార్టీ నాయకులతో కలిసి వెంకన్న భౌతిక కాయాన్ని సందర్శించారు. మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.వెంకన్న కుటుంబ సభ్యులను ఆయన పరా మర్శించి..తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జి తేందర్ రెడ్డి,నియోజకవర్గ కార్యదర్శి యర్ర బాబు,మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్,గిరిజన సమా ఖ్య జిల్లా అధ్యక్షుడు బానోతు రాంబాబు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్,మండల నాయకులు అమర నేని వీరభద్రం,తెప్పల సత్యం, మాదినేని వెంకన్న,పొన్నం రాంబాబు, సొలం రాజు,లక్కు పతి,భీమేష్ ,అరుణ్, సైద, బోగిన బోయిన నాగేశ్వరావు పాల్గొన్నారు.



## సంఘటనకు కారకులైన వ్యక్తులపై కఠిన చర్యలుజిల్లా కలెక్టర్

*కారేపల్లి ఆగస్టు 12 ప్రభాతవార్త*

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయ సహకారాలు అందజేస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ ఎస్ అన్నారు. విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తూ మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్ నాయక్ మృతదేహానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ ఎస్ తోపాటు అటవీశాఖ ఉన్నత అధికారులు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం డిఎఫ్ఓ సిద్దార్ధ విక్రమ్ సింగ్ పలువురు ప్రజాప్రతినిధులు నవీన్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ



పథకాలు, అర్హతకు సంబంధించిన ప్రయోజనాలన్నీ కుటుంబ సభ్యులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని సమన్వయం చేస్తామని, కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. నవీన్ మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నవీన్ మృతికి కారణమైన ఘటనపై డీఎస్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట కోసం అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చడం అత్యంత ప్రమాదకరమని, ఇలాంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షి ంచబోమని స్పష్టం చేశారు. నవీన్ మృతికి దారితీసిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులైన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలుతీసుకుంటామని తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ ప్రాంతాల్లో నిఘాను మరింత పటిష్ఠం చేస్తామని పేర్కొన్నారు. ఎంత డబ్బు ఇచ్చినా పోయిన మనిషి తిరిగి రాడు. ఇలాంటి ఘటన జరగడం ఎంతో బాధాకరం. నాకు కూడా చిన్న పిల్లలు ఉన్నారు. నవీన్ కుటుంబాన్ని చూస్తుంటే చాలా బాధగా ఉందిఅంటూ డీఎస్ఓ భావోద్వేగానికి గురయ్యారు. నవీన్ కుటుంబానికి అటవీశాఖ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని, శాఖాపరంగా, ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు, ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ సేవలను అటవీశాఖ ఎప్పటికీ మర్చిపోదన్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## వైరా ఫోటోగ్రఫీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

*వైరా టౌన్ ఆగస్టు 12 (ప్రభాతవార్త)*

వైరా మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం గిరిజన సంక్షేమ భవన్‌లో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బట్ట కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా కాకాటి వినోద్ కుమార్, తేలపుట్ట ప్రసన్న ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు బట్ట కృష్ణ మాట్లాడుతూ ఫోటో వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. నూతన కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా ఏపూరి రాజారావు, ఉపాధ్యక్షులుగా ఎల్లంపల్లి రవి, చీకటిమల్లి చలపతిరావు, సహాయ కార్యదర్శులుగా తడికమల వెంకటేశ్వరరావు, బత్తుల విజయ్, కుటుంబ భరోసా నిర్వాహకుడిగా కొత్తపల్లి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు, ముత్యాల నాగేశ్వరరావు నాయకత్వంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తేలపుట్ట నాగేశ్వరరావు, ఆదూరి ప్రభాకర్, ఆదూర్ కిరణ్, తడికమల వెంకటేశ్వర్లు, ఎకరాల బాబురావు, రాంబాబు, ప్రవీణ్, గొడ్ల ప్రశాంత్, ప్రభ, కిషోర్, అనిల్, సతీష్, అయ్యప్ప, గద్వాల రవి, రేచర్ల నాగరాజు, సనా శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ముసలిమడుగు గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన సిపిఐ(ఎం) నేతలు

**పెండింగ్‌లో ఉన్న భవనాలను వెంటనే పూర్తి చేయాలి**

**ఖాళీ టీచర్ , లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి**

**సరుకులు, కూరగాయలు, పండ్లు సరఫరా చేయాలి**

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్**

*వైరా టౌన్ ఆగస్టు 12 (ప్రభాతవార్త)*

వైరా మండలం ముసలిమడుగులోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను బుధవారం సిపిఐ(ఎం) నాయకుల బృందం సందర్శించి విద్యార్థులు, ప్రిన్సిపాల్‌ను కలిసి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పాఠశాలలో అదనపు తరగతి గదులు, ఉపాధ్యాయుల నివాస భవనాల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ వెంటనే స్పందించి అవసరమైన నిధులు విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను



పూర్తి చేయాలని కోరారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరఫరా చేస్తున్న సరుకుల నాణ్యతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, నాసిరకం సరుకుల సరఫరాను నిలిపివేసి నాణ్యమైన సరుకులతో పాటు తాజా కూరగాయలు, పండ్లు అందించాలని కోరారు. అక్కడే ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ (ఆర్‌సీఓ) పాఠశాలను సందర్శించిన సందర్భంగా సిపిఐ(ఎం) నాయకులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాలకు పంపిన ఉపాధ్యాయులను వెంటనే తిరిగి ముసలిమడుగు గురుకుల పాఠశాలకు రప్పించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధనా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు, బోధనా సిబ్బంది, నాణ్యమైన ఆహారం వంటి అన్ని సౌకర్యాలను కల్పించాలని సిపిఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సర్వే బృందంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తుము సుధాకర్, నాయకులు గుడిమెట్ల రజిత, తోట కృష్ణవేణి, భూక్యా విజయ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గడ్డి మందులతో.. ప్రాణాలు తీస్తున్నారు....!

**విచ్చలవిడిగి వినియోగిస్తున్న అన్నదాతలు..!**

**పెరుగుతున్న రోగాలు, క్యాన్సర్ జబ్బులు..!**

**క్షీణిస్తున్న భూసార నాణ్యత...ప్రభుత్వ అనుమతుల్లేవు**

**...పురుగు మందుల దుకాణాల్లో విచ్చలవిడి చెలామణి..?**

**కల్లప్పగించి చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు..?**

*కొణిజర్ల ఆగస్టు 12 ప్రభాత వార్త*

:రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా విలసిల్లుతుందని ప్రభుత్వాలు, నాయకులు ముక్తకంఠంతో నిత్యం హర్షద్వానాలు చేస్తూ అన్నదాతల అభ్యున్నతికి ఉంటాయి అనేక సంక్షేమ పథకాలకు పురుడుపోస్తూ కొనసాగిస్తున్నారు. మరోపక్క అదే స్థాయిలో అనేక పురుగుమందుల తయారీ కంపెనీలకు దొడ్డిదారిన అనుమతులిస్తూ.. ఆ పేరుతో అనేక రకాల గడ్డి మందులను సృష్టించి .. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దొడ్డి దారిలో మార్కెట్లోకి తెచ్చి.. రైతుల ద్వారా విచ్చలవిడి వినియోగానికి ఆజ్యం పోస్తూ.. యావత్ సృష్టి మనుగడకే హాని తలపెట్టుతుండడంతో.. తెలిసి తెలియక అమాయక కష్టజీవులు, రైతన్నలు పలు రకాల అనారోగ్య సమస్యలతో పాటు క్యాన్సర్ జబ్బుల బారిన పడి మంచమెక్కుతున్న దుస్థితి యావత్ రాష్ట్రంలో జిల్లాలో కొనిజర్ల మండలంలో దాపరించింది. అట్టి ప్రభుత్వ అనుమతులు లేని గడ్డి మందులు, ఇతర పురుగుమందుల చలామణిని కూకటి వేళ్ళతో సహా పెకిలించి అంతం చేసి రైతు శ్రేయస్సు కోసం పాటుపడాల్సిన సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ ఓటి కుండ సామెత అన్న చందంగా వ్యవహరిస్తూ వెలవెలబోతున్నారనేది ప్రజల విమర్శ. కాగా ఇట్టి కల్తీ గడ్డి మందులు ఇతరత్రా పురుగుమందుల దుర్మార్గం కొనిజర్ల మండలంలోని దాపరించి.. ప్రభుత్వ నిబంధనలు యదేచ్ఛగా ఉల్లంఘిస్తూ విచ్చలవిడిగా పలు రకాల హానికర గడ్డి మందులను రైతులకు అమ్మి సొమ్ము చేసుకుంటూ, ప్రకృతి మానవ హననానికి వడిగట్టుతున్నారనేది ప్రజల్లో చర్చ. ఇట్టి వ్యవహారమంతా పురుగు మందుల షాపుల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్నా కూడా సంబంధిత వ్యవసాయ శాఖ పర్యవేక్షణ ఏమాత్రం ఉందనేది తొంగి చూస్తే అర్థమవుతుంది. వాస్తవానికి వ్యవసాయానికి సంబంధించి భూసార, క్రిమిసంహారక ఎరువుల వినియోగం పరిమితికి మించి వాడకూడదని అవగాహన రైతులు వ్యవసాయ కూలీలకు లేకపోవడంతో, విచ్చలవిడి వినియోగంతో పలు రకాల అనారోగ్య సమస్యల తోపాటు క్యాన్సర్ జబ్బులు విపరీతంగా పెరుగుతున్నాయి. గత దశాబ్ద కాలంలో తో క్యాన్సర్ వ్యాప్తి, 10 శాతం నుండి 17 శాతం వరకు పెరుగుతున్నాయి.. కాగా ఏటా 14.6 మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. అలాగే కిడ్నీ జబ్బులు వ్యాప్తిలో ప్రపంచంలో భారతదేశ నాలుగో స్థానంలో ఉండడం కొసమెరుపు , ఇతరత్రా ఇతరత్రా బీపీ, షుగర్ గుండె ,వ్యాధుల తీవ్రత ఇంతే స్థాయిలో పెరగడం, దానికి తెలంగాణ రాష్ట్రం కూడా ముందు వరుసలో ఉందనేది అక్షర సత్యం. ఏది ఏమైనా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన వ్యవసాయ పద్ధతులు మెలుకువలు తెలుసుకునేలా అవగాహన కల్పించి ,నిషేధిత గడ్డి మందులు ఇతరత్రా పురుగుమందుల సరఫరాను నిషేధించి, ఆరోగ్యకరమైన వ్యవసాయానికి, రైతు శ్రేయస్సుకు పాటుపడాలని ప్రజలు ప్రజాస్వామిక వాదులుముక్త కంఠంతో కోరుతున్నారు

## కామేపల్లి మండల మోడ్రన్ కబడ్డీ కమిటీ అధ్యక్షులుగా అజ్మీర శివ, ప్రధాన కార్యద ర్శిగా పగిళ్ల రామకృష్ణ

**ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని అభినందించిన జిల్లా అధ్యక్షులు అరెం రవి**

*కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :*

మోడ్రన్ కబడ్డీ ఖమ్మం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మోడ్రన్ కబడ్డీ చైర్మన్ మేక దేవరాజు, జిల్లా మోడర న్ కబడ్డీ అధ్యక్షుడు ఆరెం రవి సారధ్యంలో బుధవారం కామేపల్లి లో సమావేశం ని ర్వహించారు. ఈ సమావే శంలో కామేపల్లి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షు డు గా అజ్మీర శివ, ప్రధాన కార్యదర్శి గా పగిళ్ల రామ కృష్ణ, కోశాధికారి గా బుట్టి గోపి లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఏకగ్రీవ ఎన్నిక పట్ల జిల్లా, రాష్ట్ర బాధ్యులు, జిల్లా అధ్యక్షులు ఆరెం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం రంగారా వు, ట్రెజరర్ అన్నపురెడ్డిపల్లి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు మో డరన్ కబడ్డీ ఫౌండర్ కుం భం రామ్ రెడ్డి, తెలంగాణ మోడరన్ కబడ్డీ ప్రధాన కార్యదర్శి ఆరె తిరుపతి, కామేపల్లి మాజీ సర్పంచ్ అ జ్మీర హరినాయక్ తదితరు లు అభినందనలు తెలిపా రు.

